# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శనివారం 06, జులై 2024 16 పేజీలు




## సిఐపై ఎట్రాసిటీ కేసు

నలుగురు కానిస్టేబుళ్ళనూ వేటాడుతున్న దురదృష్టం

ఎస్ఐ ఆత్మహత్యాయత్నం ఎపిసోడ్‌లో మరోమలుపు

అశ్వారావుపేట పోలీస్ స్టేషన్‌ని ఆవరించిన నిశ్శబ్దం

శ్రీనివాస్ ఆరోగ్యంపై క్షణక్షణం ఉత్కంఠ

2వ పేజీలో...



2 లో..

-ఛత్తీస్‌గఢ్‌లోని జాంబ్‌గిరి (కికిర్ధా)లో ఘటన

-మృతుల్లో ముగ్గురు ఒకే కుటుంబానికి చెందిన వారు

-మరో ఇద్దరు బంధువులు

-రంగంలోకి దిగిన రిస్క్యూటీమ్

-మృతదేహాల వెలికితీత

-విషాదంలో గ్రామస్తులు

-మృతికి గల కారణాలను అన్వేషిస్తున్న అధికారులు

## బావిలో నుంచి విషవాయువు.. లీకేజ్

## ఐదుగురు మృతి



చర్ల, ప్రభాతవార్త :

ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని చంపా జిల్లా జాంబ్‌గిరి (కికిర్ధా)లో బావితో విష వాయువు లీకేజీ కారణంగా ఐదుగురు మృతిచెందారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానిక చెందిన రామచంద్ర జైశ్వాల్ బావిలో చెక్కు ముక్క పడడంతో దానికి తీసేందుకు బావిలోకి దిగాడు. బావిలోకి దిగిన అతను బయటకు రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. జైశ్వాల్ రక్షించే క్రమంలో రమేష్ పాటిల్,



16వ పేజీలో...

## ఏజెన్సీపై ప్రత్యేక దృష్టి

అభివృద్ధి పథంలో గుండాలను అగ్రగామిగా నిలుపుతాం

అభివృద్ధిలో ఏజెన్సీ ప్రాంతాలను జిల్లాకు ఆదర్శంగా చేస్తాం

సంపూర్ణతా అభియాన్ లక్ష్యాలను సమిష్టిగా సాధిద్దాం

: కలెక్టర్ జితేష్ వి పాటిల్

## అవసరమైతే తప్పించుకుంటాను

డిఐఈవో రవిబాబు



మెడికల్ ఆకాడమీల బాగోతం రవిబాబు చుట్టు తిరుగుతుంది

డాక్టర్స్ మెడికల్ ఆకాడమీకి షోకాజ్ నోటీసులు జారీ

ప్రభాతవార్తకు డిఐఈవో రవిబాబు వివరణ

9వ పేజీలో...



















# సిఐపై ఎట్రాసిటీ కేసు

**నలుగురు కానిస్టేబుళ్ళనూ వేటాడుతున్న దురదృష్టం**

**ఎస్ఐ ఆత్మహత్యాయత్నం ఎపిసోడ్‌లో మరోమలుపు**

**అశ్వారావుపేట పోలీస్ స్టేషన్‌ని ఆవరించిన నిశ్శబ్దం**

**శ్రీనివాస్ ఆరోగ్యంపై క్షణక్షణం ఉత్కంఠ**

అశ్వారావుపేట-ప్రభాతవార్త

అశ్వారావుపేట ఎస్ఐ శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్యాయత్న ఎపిసోడ్ లో ఈరోజు మరో ఆసక్తికర మలుపు. ఆయన సతీమణి కృష్ణవేణి.., సిఐ జితేంద్రరెడ్డి, కానిస్టేబుళ్ళు శేఖర్, శివనాగరాజు, సుబానీ, సన్యాసినాయుడు, లపై హైదరాబాద్‌లో జీరో ఎఫ్ఐఆర్ కింద ఫిర్యాదు చేశారు. తన భర్త ఈ దుస్థితికి రావడానికి పై వాళ్ళే కారకులని, దళిత జాతుల్లో పుట్టిన పాపానికి, అడుగడుగునా వీళ్ళ అగ్రకుల అహంకారం మా కుటుంబాన్ని కాటేసిందని, శ్రీనివాస్ ఆత్మహత్యకు పాల్పడ్డానికి కేవలం వీళ్ళ వేధింపులేనని ఆ ఫిర్యాదులో ఆరోపించారు. ఈ నేపథ్యంలో జీరో ఎఫ్ఐఆర్ నెంబర్: 06/2024 అండర్ సెక్షన్ 3(1) (ఎ)(ఎస్), 3(2)(ఆర్ఎ) ఆఫ్ ఎస్సి/ఎస్టి (పిఒఎ) ఎమెండ్‌మెంట్ ఎక్ట్-2015, 306, 511 రెడ్‌విత్ 34ఐపిసి ప్రకారం హైదరాబాద్ మలక్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కావడంతో మునుముందు ఈ దుర్ఘటన ఇంకెన్ని అనర్థాలు చూపిస్తుందోనని పోలీస్ శాఖతో సహ అందరూ ఆందోళన పడుతున్నారు. తాజా పర్యవసానంతో గడచిన నాల్గురోజులుగా అశ్వారావుపేట పిఎస్‌లో నిశ్శబ్దం ఆవరించి ఉన్నది. ఇక్కడ పనిచేస్తున్న సిబ్బంది ఎవ్వరిలోనూ సంతోషం లేదు. ఒక్కమాటలో చెప్పాలంటే యంత్రాంగం షాక్‌లో ఉన్నది. దానికితోడు చికిత్స పొందుతున్న ఎస్ఐ ఆరోగ్య పరిస్థితి క్షణక్షణం ఉత్కంఠ రేపుతున్నది. ఏ మెసేజ్ వచ్చినా అందరూ ఉలిక్కిపడి చూస్తున్నారు. ఎంత విషయంగా ఉందని వార్తలు వస్తున్నా ఏదో అద్భుతం జరిగి ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలనే సమాజమంతా కోరుతున్నది.





# బావిలో (గ్యాస్) విషవాయువు లీకేజ్

(మొదటి పేజీ తరువాయి..)

రాజేంద్ర పాటిల్ ఒకరి తరువాత మరొకరు బావిలోకి దిగారు. వారు కూడా బయటకు రాకపోవడంతో కుటుంబసభ్యుల్లో, గ్రామస్తుల్లో ఆందోళన మొదలైంది. బావిలో ఏం జరుగుతుందో ఎవరికి అర్థం కావడంలేదు .. మరింత ఆందోళన మొదలైంది. ధైర్యం చేసి మరో ఇద్దరు జితేంద్రపటేల్, టికేశ్వర చంద్రలు బావిలోకి దిగారు. కనీసం వారు కూడా బయటకు రాలేదు. అసలేం జరుగుతుంది అన్న ఆలోచన మొదలైంది. దీంతో గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటన ప్రాంతానికి చేరుకున్న పోలీసులు బావిని పరిశీలించి విషవాయువు లీకేజీ కారణంగా మృతిచెంది ఉంటారని ప్రాథమిక నిర్ధారణకు వచ్చి పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. దీంతో వెంటనే స్పందించిన బిలాస్‌పూర్ రేంజ్ ఇన్స్‌పెక్టర్ జనరల్ సంజీవ్ శుక్లా స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ టీమ్‌ను పిలిపించి మృతదేహాలను వెలికి తీసారు. ఈ ఘటనపై బిలాస్‌పూర్ రేంజ్ ఐజీ సంజీవ్ శుక్లా ఘటనలపై మాట్లాడుతూ .. బావిలో విషవాయువు వెలువడడంతో వారు చనిపోయినట్లు ప్రాథమికంగా నిర్ధారణ అయ్యిందని, బావిలో విషవాయువు ఎలా వచ్చింది అన్న కోణంలో సంబంధిత శాఖ ద్వారా విచారణ చేపట్టామని ఆయన మీడియాకు తెలిపారు.

# నేటి నుంచి ఆషాడం



**పండుగల సందడి ప్రారంభం**

ఖమ్మం కల్చరల్, జులై 5 ప్రభాతవార్త:

ఆషాఢ మాసం అనేక పర్వదినాలను తీసుకోస్తుంది. పూర్వాషాఢ నక్షత్రంతో పౌర్ణమి వస్తుంది కనుక ఆషాఢం మాసం అంటారు. ఆధ్యాత్మిక పరంగా చూస్తే ఆషాఢ మాసం ఎంతో విశిష్టమైనది. మిథున రాశిలోకి సూర్యుడు సంక్రమించిన క్షణం నుంచే ఆరు నెలల దక్షిణాయనం ప్రారంభం. శనివారం నుంచి ఆషాఢం ప్రారంభమవుతుంది. తొలకరి వానాల పలకరింపులు ఒక వైపు.. కొత్త జంటల వియోగాలు, అరచేతిలో ఎర్రమందారాల్లా గోరింటాకు ముచ్చట్లు, బోనాలఊరేగింపులు, పండుగల సందడి నెలకొంటుంది. ఈ మాసంలో తొలి ఏకాదశి మొదటి పండుగతో భక్తుల పూజలు ప్రారంభం కాగా, గురు, వ్యాస పూర్ణిమలు భక్తిప్రవృత్తులను వెదజల్లుతున్నాయి. మరో వైపు ఈ ఏడాది రంజాన్ పర్వదినం కూడా ఆషాడంలోనే రావడం విశేషం..పండుగ సందడులు ఎలా ఉన్నా కొత్త జంటలకు ఈ ఆషాడ మాసం కాస్త వియోగాన్ని పంచిన సరదా ముచ్చట్లను పెంచుతోంది. ఈ శూన్యమాసంలో జంటలను ఒకటి కానిస్తే మంచిది కాదని పెద్దల మాట.ఆ సాగు పనులను సవ్యంగా సాగనివ్వద్దని పూర్వీకుల ఆలోచన. అందుకే కోడళ్లకు, అల్లుళ్లకు ఆషాడమాసంలో అత్తవారిళ్ళు నిషేదం. వ్యవసాయం ముమ్మరంగా సాగే కాలంలో ఇతరత్రా వ్యవహారాల వల్ల అవరోధాలను నిరోధించడమే పెద్దల ఈ ధర్మబద్ద నిర్ణయ ం. ఈ ఆషాఢమాసం సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టే మాసం. ఆడపిల్లల అరచేతులు గోరింటాకుతో ఎర్ర మందారాల్లో పండి ముచ్చట గొలుపుతాయి. ఇంటిల్లిపాది గోరింటాకును అరచేతులపై అనవాయితీగా అలంకరిం చుకొని ఆనందాన్ని పంచుకుంటారు. అరచేతిలో గోరింటాకు ఎర్రగా పండితే మంచి మొగుడు వస్తాడంటూ బామ్మలు ఆటపట్టిస్తారు. ఈ గోరింటాకు ఆడవారి ఐదోతనానికి బలమని పెద్దవాళ్ళ ఉద్బోధ. ప్రాచీన సంప్రదాయాన్ని కాపాడుకునేందుకు మెహింది పోటీలను కళాశాలలో సందడిగా నిర్వహిస్తున్నారు. ఆషాడమాసం రావడంతోనే తెలంగాణ ప్రాంతాలలో బోనాల జాతర సంబురాలు ప్రారంభమవుతాయి. నెత్తిన బోనం ఎత్తి మహిళలు ఊరేగింపులు, డప్పు వాయిద్యాలతో కేరింతలు,శివసత్తుల నృత్యాలు ఎంతో సందడి చేస్తాయి. గ్రామదేవతలను బోనాలతో పూజించడం వర్షాకాలంలో వచ్చే రుగ్మతల భారీ నుంచి తమను రక్షించాలని, వర్షాలు మెండుగా కురవాలని, పంటలు పుష్కలంగా పండాలని దేవతలను కోరుకుంటూ మొక్కులు చెల్లించడం బోనాల సంప్రదాయం. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తరువాత ప్రభుత్వం రాష్ట్ర పండుగగా బోనాల పండుగను ప్రకటించడంతో తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాన్ని చాటేలా ప్రభుత్వం, ప్రజలు సన్నహాలు చేస్తున్నారు. ఇందు కోసం అమ్మవారి ఆలయాలు ముస్తాబవుతున్నాయి.

## బిఎస్ఎన్ఎల్ మనుగడను కాపాడండి

**విలేకరుల సమావేశంలో బిఎస్ఎన్ఎల్ రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావు**

ఖమ్మం, జులై 5, ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకొని బిఎస్ఎన్ఎల్ మనుగడను కాపాడాలని బిఎస్ఎన్ఎల్ ఈయూ రాష్ట్రకార్యదర్శి గుత్తా సాంబశివరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశప్రజలు అధికారులకు తక్కువ ధరలతో అందుబాటులో బిఎస్ఎన్ఎల్ మనుగడను కాపాడాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గతంలో అనేకమార్లు కేంద్రం మంత్రులకు వినతి పత్రాలు అందజేసినప్పటికి రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర నెట్‌వర్క్‌లు విపరీతమైన టారిఫ్‌లు పెంచి ప్రజలపై భారం మోపుతున్నాయని అన్నారు.తక్షణమే బిఎస్ఎన్ఎల్ 4జి, 5జిసేవలను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కేంద్రప్రభుత్వాన్ని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుమలాచార్యులు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు వి.వి.నాగేశ్వర్‌రావు, జిల్లా సహాయ కార్యదర్శి వి.సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఆత్మహత్య ఘటనలో బిగిస్తున్నఉచ్చు

**వీడియో చిత్రీకరించిన ఇరువురు గుర్తింపు**

**రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఘటన**

**విచారణలో ప్రముఖ ప్రజాప్రతినిధి సైతం**

**సమగ్ర విచారణలో వీడియోలు లభ్యం**

**పొద్దుటూరు సంఘటనలో పలువురు అరెస్ట్**

క్రైం ఖమ్మం, జులై 5, ప్రభాతవార్త:

రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన రైతు ఆత్మహత్య ఘటనలో పలువురికి ఉచ్చుబిగిసింది. తన భూమిని ధ్వంసం చేశారని ఆరోపిస్తూ ఓ రైతు పురుగు మందులు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన విధితమే. రైతు మరణానికి ముందు వీడియో చిత్రీకరించిన ఇరువురిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించినట్లు సమాచారం. విచారణలో ప్రముఖ ప్రజాప్రతినిధికూడా ఉన్నట్లు తెలుస్తోంది. పోలీసులు అన్ని కోణాల్లో విచారణ చేపట్టిన అనంతరం ఆ ప్రజాప్రతినిధికూడా భాగస్వామ్యం ఉన్నట్లు వినికిడి. ఖమ్మం జిల్లా చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన రైతు బొజ్జెడ ప్రసాద్ 45, గత సోమవారం ఖమ్మంలోని కలెక్టరేట్ సమీపంలో ఉన్న మామిడితోటలో పురుగుమందులు తాగి బలవన్మరణానికి పాల్పడ్డారు. ఈ



సంఘటనపై ఖానాపురం పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. శుక్రవారం మొత్తం పొద్దుటూరు గ్రామానికి చెందిన 8మందిని అరెస్టు చేసినట్లు తెలిసింది. సమగ్ర విచారణలో పోలీసులు వాస్తవాలు వెలుగుతీసిన అనంతరం అసలు రైతు ప్రోత్సహించి వీడియో చిత్రీకరించి బలవన్మరణానికి పాల్పడ్డానికి కారకులైన వారి మీద కూడా కేసులు నమోదు చేశారని తెలుస్తోంది. మృతుడు బొజ్జెడ వీరభద్రయ్య ఇచ్చిన ఫిర్యాదును పురస్కరించుకొని ఖానాపురం హావేలి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఆర్.భానుప్రకాష్ కేసు విచారణ జరిపి అతని చావుకుకారకులైన 8మందిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈ అరెస్ట్‌లో పెంట్యాల నాగులమీరా రియల్‌ఎస్టేట్ వ్యాపారి గుడిపుడి రజినికాంత్ వేల్పుల కోటయ్య, మొగిలి శ్రీను, షేక్ సిద్దయ్య, వేల్పుల నరసింహారావు, షేక్ సైదులు, మొగిలి మాదవరావులు కలరు. ఇట్టి కేసులో కొంతమంది సాక్షులు విచారణ చేయాల్సిన ఉన్నప్పటికి కొంతమంది నేరస్తులను అరెస్ట్ చేయాల్సి ఉందని సిఐ తెలిపారు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రుల ఇలాకాలో రైతు ప్రభాకర్ ఆత్మహత్య చేసుకున్నతీరుపై సాక్షాత్తు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సైతం స్పందించి సమగ్ర విచారణ జరిపి నివేదిక అందజేయాలని ఆదేశించిన నేపథ్యంలో ఎట్టకేలకు పోలీసులు విచారణ పూర్తి చేసి 8మందిని అరెస్ట్ చేయడం జరిగింది. నగర ఏసిపి ఎస్వీ రమణమూర్తి చాకచక్యంతో సిఐ భానుప్రకాష్ పర్యవేక్షణలో నిందితులను అరెస్ట్ చేయడంలో కీలకంగా వ్యవహరించారు.

# నేరాలు-దారుణాలు



# బంగారు ఆభరణాల పేరుతో ఘరానా మోసం

## బాధితులు ఆందోళన- పోలీసులకు ఫిర్యాదు

నేలకొండపల్లి, జూలై 5 (ప్రభాతవార్త): బంగారం ఆభరణాల పేరుతో లక్షలు కాజేసి మోసగించిన ఘరానా మోసగాని ఉదంతం ఒకటి ఆలస్యంగా గువ్వలగూడెం గ్రామంలో వెలుగులోకి వచ్చింది. ఈ మోసం బారిన పడిన బాధితులు తమకు న్యాయం చేయాలని కోరుతూ నేలకొండపల్లి పోలీసులను ఆశ్రయించారు. ఇందుకు సంబంధించి బాధితులు తెలిపిన వివరాల ప్రకారం, గువ్వలగూడెం గ్రామంకు చెందిన విశ్రాంత ఆర్మీ ఉద్యోగి ఒకరు ఖమ్మం పట్టణం లోని బంగారు నగల దుకాణం కంపెనీలో ఏజెంట్‌గా చేరాడు. కంపెనీ గోల్డ్ స్కీమ్‌లో భాగంగా కనిష్టంగా బాధితులకు ఇచ్చిన రసీదు నెలకు రూ.5వేలు చొప్పున 11నెలలకు వాయిదాల లో రూ.55వేలు కట్టాల్సి ఉంటుంది. దీనికి కంపెనీ అదనంగా రూ.10వేలు కలిపి ఎలాంటి తయారీ ఛార్జీలు లేకుండా ఆఖరీదులో వచ్చే బంగారు

ఆభరణాన్ని చందాదారులకు తయారు చేసి ఇచ్చే విధంగా ఒప్పందం చేసుకున్నారు. సదరు విశ్రాంత ఆర్మీ ఉద్యోగి గువ్వలగూడెం గ్రామంలో సుమారు 20మందిని చందాదారులుగా గత ఏడాది చేర్పించాడు. దాదాపు రూ.60 లక్షలు వరకు వసూళ్ళు చేసినట్లు తెలుస్తోంది. వాయిదాలు పూర్తి అయ్యాక చందాదారులు బంగారం ఆభరణాల విషయమై ఏజెంట్‌ను సంప్రదించగా కంపెనీ బోర్డు తిప్పేసిందని, ఖమ్మం పట్టణం లోని కంపెనీ యాజమాన్యంను సంప్రదించాలని చెప్పాడన్నారు. ఖమ్మం పట్టణం వెళ్ళి విచారిస్తే తాము చందాదారులకు ఎలాంటి బకాయిలు లేమని, మధ్యవర్తిత్వంగా ఉన్న ఏజెంట్‌కే అన్నీ అప్పగించినట్లు కంపెనీ నిర్వహకులు చెప్పారన్నారు. ఈ విషయమై బాధితులు ఏజెంట్‌ను అడగగా ఎటువంటి స్పందన లేకపోవడంతో తాము మోసపోయినట్లు గుర్తించామని బాధితులు చెప్పారు. దీంతో కొద్ది రోజుల క్రితం బాధితులు గ్రామంలోని నీటి ట్యాంక్ పైకి ఎక్కి ఆందోళన జరిపారు. పోలీసులు చొరవ తీసుకుని గ్రామస్తుల సమక్షంలో విచారించగా నగదు చెల్లిస్తానని సదరు ఏజెంట్ హామీ ఇచ్చాడన్నారు. బాధితులు ఎన్ని సార్లు వెళ్ళి అడిగినా సదరు ఏజెంట్ ఏమాత్రం పట్టించుకోవడం లేదని, ఖమ్మం పట్టణం వెళ్ళి చూడగా అసలు కార్యాలయమే లేకపోవడంతో బాధితులు తీవ్ర ఆందోళన చెందారు. దీంతో తమకు న్యాయం చెయ్యాలని బాధితులు గురువారం నేలకొండపల్లి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. నేలకొండపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ జరుపుతున్నారు.

# దాడికి పాల్పడిన మహిళ అరెస్టు

## - వివరాలు వెల్లడించిన టూటౌన్ సీఐ రమేష్



కొత్తగూడెం టౌన్, (ప్రభాతవార్త): టూటౌన్ పరిధిలోని రుద్రంపూర్‌లో నివాసం ఉంటున్న శిరీష అనే మహిళపై మాస్కువేసుకొని వచ్చి మహిళపై దాడిచేసి పరారైన నిందితురాలిని టూటౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను టూటౌన్ సీఐ రమేష్ వివరాలు వెల్లడించారు. గురువారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో రుద్రంపూర్‌లో నివసించే చాపలమడుగు శిరీష అనే మహిళ తన ఇంట్లో తన పిల్లలతో ఉండగా మరొక మహిళ తలకు ముసుగు ధరించి వచ్చి ఆమె మీద కత్తితో దాడి చేయడంతో ఆమె తీవ్ర గాయాలతో ఉండగా చుట్టుపక్కల వారు వచ్చి కాపాడి ఆమెను హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. ఈ విషయంపై ఆమె భర్త అయిన శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు గురువారం కొత్తగూడెం టూటౌన్ పోలీసులు 109, 333 బీఎన్ఎస్ యాక్టు ప్రకారం (హత్యాయత్నం) కింద కేసు నమోదు చేసి విచారణ చేయగా బాధితురాలు తన చిన్ననాటి మిత్రుడైన దుర్గాప్రసాద్ అనే వ్యక్తితో తరచూ ఫోన్ మాట్లాడుతూ చనువుగా ఉంటుందని , అతని భార్య అయిన పావని అనుమానం పెంచుకొని ఏ విధంగానైనా శిరీష అడ్డు తొలగించుకోవాలనే ఉదేశ్యంతో ఎవరూ లేని సమయం చూసి నింధితురాలు పావని సదరు మహిళ శిరీషను అంతమొందించాలని కత్తి తీసుకొని వచ్చి శిరీష మీద విచక్షణారహితంగా దాడి చేయగా శిరీషకు తలపైన, మెడ భాగంలో తీవ్రమైన గాయాలు అయ్యాయి. దుర్గాప్రసాద్ భార్య అయిన పొట్లూరి పావని గుర్తించి అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చడం జరిగిందని సీఐ వివరాలను వెల్లడించారు.

## పోడు పేరుతో అడవిని నరికేస్తున్నారు

### - మద్దుకూరులో మళ్లీ పోడు ఉద్యమం



చంద్రుగొండ, జూలై 5 - (ప్రభాతవార్త): మండలంలోని మద్దుకూరు గ్రామంలో మళ్లీ పోడు ఉద్యమం మొదలైంది. గ్రామానికి చెందిన 20 మంది గిరిజనులు శుక్రవారం అడవిలోకి ప్రవేశించి పోడు నరకడం ప్రారంభించారు. ఇప్పటికే పోడు భూములకు సంబంధించి పోడు పట్టాల జారీ చేశామని, ఇకపై అడవుల నరికితే కఠిన చర్యలు ఉంటాయని ఓ వైపు అటవిశాఖ అధికారులు హెచ్చరిస్తున్నా కానీ మరోవైపు పోడు నరికివేత యధేచ్ఛగా సాగుతోంది. తమకు ఎలాంటి భూములు లేవని, పోడు నరికి వ్యవసాయం చేసుకుంటామని గిరిజనులు చెప్తున్నారు. ఇప్పటికే అడవులు పలుచబడ్డాయని, ఇదే తరహాలో పోడు నరికి అడవులను నాశనం చేస్తే పర్యావరణ పరిరక్షణ సాధ్యంకాకపోవచ్చని పలువురు పేర్కొంటున్నారు. అటవీ అధికారులు ఇపనపటికైనా స్పందించి పోడు పేరిట అడవులను సంహారం నిలుపుదల చేయాలని మండల వాసులు కోరుతున్నారు.

## రైలు కింద పడి గుర్తుతెలియని యువకుడి ఆత్మహత్య



మధిరరూరల్, జూలై 5, (ప్రభాతవార్త): గూడ్స్ రైలు కింద పడి గుర్తుతెలియని యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం మధిర-మోటమర్రి రైల్వేస్టేషన్‌ల మధ్య జరిగింది. యువకుడి వయస్సు 30సంవత్సరాలు ఉంటాయని అతని వద్ద ఎలాంటి గుర్తింపుకార్డులు లభించలేదు. మృతుడు గులాబీరంగు చొక్కా, నీలం రంగు నైట్‌ఫ్యాంట్ ధరించి ఉన్నాడు. మృతుడి కుడిచేతిపై అమ్మానాన్న అని పచ్చబొట్టు ఉంది. ఆ యువకుడి శవాన్ని గుర్తించటం కోసం ఖమ్మం అన్నం సేవ పౌండేషన్ చైర్మన్ శ్రీనివాసరావు సహాయంతో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీలో భద్రపరిచారు. ఈ కేసును మధిర జీఆర్‌పీ అవుట్‌పోస్టు ఇన్‌చార్జ్ ఎస్.వేణుగోపాల్‌రెడ్డి దర్యాప్తు చేస్తున్నారు. ఈ యువకుడిని గుర్తిస్తే 8712558589, 8712658607కు సమాచారం అందించాలని ఆయన సూచించారు.

## బాధితులకు సత్వర న్యాయం జరిగేలా సమగ్ర విచారణ చేపట్టాలి

### - సుజాతనగర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు



కొత్తగూడెం క్రైం, జూలై 5 - (ప్రభాతవార్త): జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు సుజాతనగర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించారు. పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు సత్వర న్యాయం జరిగేలా సమగ్ర విచారణ చేపట్టి బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. పోలీస్ స్టేషన్‌లో పనిచేసే సిబ్బంది అందరూ కూడా వర్టికల్స్ వారీగా తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రెహమాన్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, సుజాతనగర్ ఎస్సై జుబేదా, సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తగూడెం డీఎస్పీపై చర్యలు తీసుకోవాలి

### - టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి షఫీ మహ్మద్

కొత్తగూడెం క్రైం, జూలై 5 - (ప్రభాతవార్త): టీయూడబ్ల్యూజే (143) టీజేఎఫ్ ఆధ్వర్యంలో కొత్తగూడెం డీఎస్పీపై చర్యలు తీసుకోవాలని కోరుతు శుక్రవారం జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. దీనిపై ఎస్పీ సానుకూలంగా స్పందిస్తూ చర్యలు తీసుకోవాలని జరనలిస్టుకి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి షఫీ మహ్మద్ మాట్లాడుతూ... జిల్లాలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ఖండిస్తున్నామన్నారు. అదే విధంగా న్యాయం కోసం వెళ్లిన పాల్వంచ లో ఓ రిపోర్టర్‌పై డీఎస్పీ దుర్భాషలాడుతూ చేయి చేసుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఉన్నతాధికారులు కొత్తగూడెం డీఎస్పీపై తగిన చర్యలు తీసుకోకుంటే జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో న్యాయం జరిగే వరకు జిల్లా వ్యాప్తంగా పోరాటాలను ఉధృతం చేస్తామన్నారు. ప్రభుత్వానికి, పోలీస్‌శాఖకు వారదిగా పనిచేస్తున్న జరనలిస్టులపై కొత్తగూడెం డీఎస్పీ దురుసుగా ప్రవర్తించడం సమంజసం కాదని వ్యాఖ్యానించారు. ఎస్పీకి ఫిర్యాదు చేసిన వారిలో జిల్లా అధ్యక్షుడు వట్టికొండ రవి, ఈశ్వర్, మోటమర్రి రామకృష్ణ, వాహేద్, చీమకుర్తి రామకృష్ణ, అఫ్జల్, నరేష్, క్రాంతికుమార్, రాజ్‌కుమార్, కలీం, సంజీవ్, వెంకట నారాయణ గౌడ్, శ్రీకాంత్, యాకూబ్ పాషా, శ్రీకాంత్, కోటేష్ యాదవ్, స్వామి, శేఖర్, శ్రీనివాస్, చాంద్‌పాషా, హుస్సేన్, కాకటి బాబు, జాన్సన్‌బాబు, సత్య ప్రకాష్, రాందాస్, స్వామి పాల్గొన్నారు.

## జిల్లాలో ఎనిమిది మంది ఎస్సైబదిలీలు

కొత్తగూడెం క్రైం, జూలై 5 - (ప్రభాతవార్త): జిల్లాలో పనిచేస్తున్న ఎనిమిది ఎస్సైలను బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. కొత్తగూడెం టూటౌన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తునన ఇ. రాజేష్‌ను బూర్గంపాడుకు బదిలీ చేశారు. సీసీఎస్2లో ఎస్సైగా ఉన్న రాజ్‌కుమార్‌ను ఏడూళ్లబయ్యారం పోలీస్ స్టేషన్‌కు, బూర్గంపాడులో ఎస్సైగా పనిచేస్తున్న కే.సుమన్‌ను సీసీఎస్2కు బదిలీ చేశారు. ములకలపల్లిలో ఎస్సైగా ఉన్న రాజమౌళిని గుండాల పోలీస్ స్టేషన్‌కు, వీఆర్ భద్రాద్రి కొత్తగూడెంలో పనిచేస్తున్న రంజిత్‌ను మణుగూరు ఎస్సై 2గా బదిలీ చేశారు. ఏడూళ్ల బయ్యారంలో విధులు నిర్వహిస్తున్న ఎస్సై వెంకటప్పయ్యను దుమ్ముగూడెం ఎస్సైగా, దుమ్ముగూడెం ఎస్సైగా ఉన్న కేశవరావును వీఆర్ భద్రాద్రి కొత్తగూడెంకు, గుండాల ఎస్సై రాజశేఖర్‌ను ములకలపల్లికి బదిలీ చేశారు. బదిలీ అయిన వారు వెంటనే తమ విధుల నుంచి రిలీవ్ అయి బదిలీ అయిన స్థానాల్లో రిపోర్టు చేయాలని ఆయన సూచించారు.

# వరదలను ఎదుర్కొనేందుకు పటిష్టంగా కరకట్ట పనులు

**-గోదావరి కరకట్ట బలహీనంగా ఉన్న చోట ఇసుక బస్తాలు ఏర్పాటు**

**-దుమ్ముగూడెం గోదావరి కరకట్టకు ఉన్న స్లూయిస్‌లు పటిష్ట పరిచిన అధికారులు**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని గోదావరి వరదలు, వర్షాలు సమీపిస్తున్న దృష్ట్యా దుమ్ముగూడెం వద్ద గోదావరి కరకట్ట బలహీనంగా ప్రదేశంలో కరకట్టకు ఇసుక బస్తాలు అమర్చి కరకట్టను నీటిపారుదల శాఖ అధికారులు పటిష్ట పరిచారు. నీటిపారుదల శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఏఈ రాజుసుహాస్ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం



వర్క్‌షాపు గ్రామాల వద్ద కరకట్టకు ఇసుక బస్తాలు అమర్చి పటిష్ట పరిచారు. అలాగే కరకట్టకు ఉన్న మూడు స్లూయిస్‌లను పటిష్టంగా నిర్మించి స్లూయిస్ ప్రాంతాల్లో స్లూయిస్ వరకు గోదావరి వరద వచ్చిన తూముల ద్వారా గోదావరి నీళ్ళు దుమ్ముగూడెం గ్రామంలోకి ప్రవేశించకుండా ఇసుక బస్తాలు అమర్చి పటిష్టత చేశారు. గత రెండు సంవత్సరాల క్రితం గోదావరి భారీగా ఉప్పొంగడంతో దుమ్ముగూడెం వర్క్‌షాపు గ్రామాల మధ్య హెడ్‌లాక్స్‌కి సమీపంలో గోదావరి కరకట్టపై గోదావరి నీరు వచ్చి కరకట్ట కొట్టేసే సమయంలో నీటిపారుదల శాఖ అధికారి రాజుసుహాస్, ప్రిట్టింగ్ టెక్నిషియన్ ఎం.డీ.మస్తాన్‌వలీభేగ్ సాహసోపేతంగా రాత్రి సమయంలో కూడా కరకట్టకు ఇరువైపులా ఇసుకబస్తాలను పడవ ద్వారా తీసుకుని వెళ్ళి కరకట్ట కొట్టకుండా తమ వంతు ప్రయత్నాలు చేశారు. వారు ప్రయత్నం ఫలించి ఎటువంటి అవాంఛనీయ సంఘటన చోటుచేసుకోలేదు. దీంతో దుమ్ముగూడెం వర్క్‌షాపు ములకపాడు, లక్ష్మీనగరం తదితర ప్రాంతాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ముందస్తు చర్యల్లో భాగంగా ఆ ప్రదేశంలో ఇసుక బస్తాలు, కరకట్టకు అమర్చి కరకట్ట పటిష్టంగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకున్నారు.






## సుభాష్‌నగర్ కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే డా.తెల్లం

**భద్రాచలంటౌన్ ,ప్రభాతవార్త :**
భద్రాచలం సుభాష్‌నగర్ కాలనీలో పలు సమస్యలు న్నాయని తెలుసుకుని పరిష్కరించడానికి భద్రాచలం శాసనసభ్యులు డా.తెల్లం వెంకట్రావు సందర్శించారు. సుభాష్‌నగర్ కాలనీలో అంగన్‌వాడీ కేంద్రం శిథిలావస్థ పరిస్థితిలో ఉండటానికి చూసి వెంటనే జిల్లా అధికారులతో మాట్లాడి మరమ్మత్తు పనులు ప్రారంభించడం ఆదేశించారు. కాలనీలో ప్రజలు రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని విన్నవించుకోగా, నూతన రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని తెలియజేగా వెంటనే గ్రామపంచాయతీ అధికారులతో మాట్లాడి పూడిక తీయాలని, నూతన రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలని ఆదేశించారు. ఖాళీ స్థలాల్లో మొలిచిన పిచ్చిమొక్కల వలన దోమలతో ఇబ్బందులు పడుతున్నామని కాలనీ వాసులు తెలియజేయగా వెంటనే ఎమ్మెల్యే అక్కడే ఉన్న పంచాయతీ కార్యనిర్వహణ అధికారి శ్రీనివాసరావుతో మాట్లాడి జేసీబీను తెప్పించి మొక్కలు తీసివేత కార్యక్రమం ప్రారంభించారు. కరకట్టకు ఆనుకుని ఉన్న నివాసాలను కరెంటు స్థంబాలు లేవని, లో వోల్టేజీ సమస్య ఉందని తెలియజేయగా వెంట ఉన్న కరెంట్ ఏతో మాట్లాడి లోవర్ డే సమస్య లేకుండా అవసరమైతే కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయమని ఆదేశించారు. అలాగే కొత్త కరెంటు స్థంబాలు పది రోజులలో ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే కాలనీలో మిషన్ భగీరథ నీళ్ళు కొరత ఉందని తెలియజేయగా వెంట ఉన్న మిషన్ భగీరథ ఏఈని వివరణ అడగగా సమస్య ఉందని చెప్పి దానిని వెంటనే పరిష్కరిస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, రత్నం రజనీకాంత్, ఎం.డీ.నవాబ్, పెద్దినేని శ్రీనివాస్, నర్రా రాము, అరికెల తిరుపతిరావు, బీ.వెంకట్‌రెడ్డి, ఎం.డీ.ఖాసింబి, చేగొండి శ్రీనివాస్, సరెళ్ళ నరేష్, దొడ్డిపట్ల కోటేష్, క్రాంతి, యూత్ నాయకులు గాడి విజయ్, ఆకుల వెంకట్, పుల్లగిరి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**
కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ భద్రాచలం మహిళా సభ్యులు నిర్వహించుకునే కిట్టిపార్టీ ద్వారా సేకరించిన నగదు నుంచి శుక్రవారం కూనవరం రోడ్డులోని సరస్వతి శిశుమందిర్ విద్యాలయంలోని విద్యార్థులకు రూ.5వేల విలువ గల నోట్‌బుక్స్‌ను అందజేశారు. అదేవిధంగా మంగళవారం జగదీష్ కాలనీలోని ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు జామెట్రీ బాక్సులను అందజేశారు. ఈ సందర్భంగా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షుడు పరిమి సోమశేఖర్ మహిళా సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెం ఎస్సైగా వెంకటప్పయ్య

**-ఎస్సై కేశవరావు బదిలీ**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం ఎస్సైగా పనిచేస్తున్న కేశవరావు బదిలీ అయ్యారు. దుమ్ముగూడెం ఎస్సైగా ఏడాళ్ళ బయ్యారం పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై వెంకటప్పయ్యను ఉన్నతాధికారులు నియమక ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటి వరకు విధులు నిర్వహిస్తున్న దుమ్ముగూడెం ఎస్సై కేశవరావును కొత్తగూడెం వీఆర్‌కు బదిలీ చేశారు.

## మొబైల్‌కోర్టుకు రెగ్యులర్ మేజిస్ట్రేట్‌ను నియమించండి

**-జిల్లా కలెక్టర్‌ను కోరిన న్యాయవాదులు**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**
భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్‌ను మర్యాదపూర్వకంగా కలిసి భద్రాచలం మొబైల్‌కోర్టుకు రెగ్యులర్ మేజిస్ట్రేట్‌ను నియమించి కోర్టును రెగ్యులర్‌గా నడిపించే విధంగా చొరవ తీసుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ నియమించేందుకు చర్యలు చేపడతానని న్యాయవాదులకు హామీ ఇచ్చారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు



చైతన్య, మాజీ ఏజీపీ పడిసిరి శ్రీనివాస్, న్యాయవాదులు ఎంపీ రమణారావు, పలివేల నరసింహారావు, ఎం.వీ.ప్రసాదరావు, నండూరి శ్రీనివాస్, ఎం.గణపతిరావు, గొడపర్తి నాగరాజు, రేపూరి జయరాజు, బండారు అరుంచంద్, తాండ్ర నాగేశ్వరరావు, బండారు రమేష్, పేరాల నాగరాజు, తాత లలిత, రవితేజ, పేరాల వెంకటేశ్వర్లు, దన్నాన రాము, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్‌టీయూ మిత్రపక్షాల ఆధ్వర్యంలో మహాధర్నా

**సారపాక, ప్రభాతవార్త :**
ఐటీసీ పీఎస్‌పీడీ భద్రాచలం యూనిట్‌లో శుక్రవారం భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్, సీఐటీయూ, ఐడియల్ ఎంప్లాయిస్ యూనియన్ మిత్రపక్షాల సంఘాలు నాయకులతో కలిసి జనరల్ షిఫ్ట్ అడ్మిన్ బ్లాక్ దగ్గర పెద్ద ఎత్తున మహాధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికుల సమస్యలు, రికగ్నైజ్డ్ యూనియన్ ఇచ్చిన హామీలు, పెండింగ్ సమస్యల మీద నాయకులు సానికొమ్ము శంకర్‌రెడ్డి, ఎం.వెంకటేశ్వర్లు, ఎం.ఏ.షాబీర్ మాట్లాడుతూ ... కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పాత సర్క్యూలర్‌ను వెంటనే రద్దు చేయాలని, పారదర్శకతంతో నూతన క్వార్టర్స్ సర్క్యూలర్‌ను పెడుతూ అర్హులైన ప్రతి కార్మికుని పేరును జత చేయాలని, నూతన క్వార్టర్స్ నిర్మాణం అన్ని ఫేజ్‌లను ఒకేసారి ఈ వేతన ఒప్పందంలోనేపూర్తి చేయాలని, నూతన




క్వార్టర్స్ నిరామణం అన్ని ఫేజ్‌లను ఒకేసారి ఈ వేతన ఒప్పందంలోనే పూర్తి చేయాలని, ఈ-3 గ్రేడ్ కార్మికులందరికి ఎల్‌ఏటీ ప్రకారం క్వార్టర్స్ సదుపాయం కల్పించాలని కోరారు. తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ కార్మికులతో కలిసి పెద్ద ఎత్తున యాజమాన్యం వారికి మెమోరాండం అందజేసి పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేని యెడల రానున్న రోజుల్లో ఉద్యమం ఉధృతం చేస్తామని, దానికి పూర్తి బాధ్యత యాజమాన్యందేనని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## సాకేతపురంలో అమావాస్య అన్నప్రసాద వితరణ

**సారపాక, ప్రభాతవార్త :**



శుక్రవారం జేష్య అమావాస్య సందర్భంగా సాకేతపురం ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో ఉదయం 6 గంటల నుంచి స్వామి వారికి ప్రత్యేకమైన పూజలు అభిషేకం, హనుమాన్ చాలీసా సత్సంగం నిర్వహించారు. ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు స్వామి వారికి ఆకుపూజ కార్యక్రమాన్ని శివసాయికుమార్‌శర్మ నిర్వహించారు. అదేవిధంగా రాఘవేంద్రప్రసాద్‌చే ప్రవచనం, అనంతరం తీర్థప్రసాద వితరణ చేశారు. మధ్యాహ్నం 12.30 గంటల నుంచి అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించగా సుమారు 200 మంది భక్తులకు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సాకేతపురం ఆంజనేయస్వామి సేవా సమితి, కమిటీ సభ్యులు ఎం.వీ.సుబ్రహ్మణ్యం, వై.కామేశ్వరరావు ఎం.సతీష్, సుబ్బారావు, వెంకటేశ్వర్లు, గోపి, కిషోర్, రాంప్రసాద్, బీ.సురేష్, సత్తిబాబు, రాంబాబు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఆదివాసీ రైతులకు పోడు పట్టాలు అందించాలి

**-ఐటిడిఏ పీవోకు రైతులు వినతి**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
దుమ్ముగూడెం మండలం ఆర్లగూడెం గ్రామానికి చెందిన 31 మంది రైతు కుటుంబాలకు పోడు భూములకు పట్టాలు అందలేదని వెంటనే ఆ రైతులకు పోడు పట్టాలు అందించాలన కాంగ్రెస్ పార్టీ జిల్లా కిసాన్‌సెల్ ఉపాధ్యక్షుడు దర్శి వెంకటసాంబశివరావు అధికారులను డిమాండ్ చేశారు. భద్రాచలం ఐటిడిఏ పీవో పీ.రాహుల్‌కు ఆయన ఆధ్వర్యంలోని ఆర్లగూడెం రైతులు శుక్రవారం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఆదివాసీలకు చెందిన పోడు భూములకు గతంలో సర్వే జరిగిన వారికి పట్టాలు ఇవ్వడంలో గత ప్రభుత్వం జాప్యం చేసిందని, తరతరాల నుంచి పోడు వ్యవసాయం చేసుకుంటున్న నిరుపేద ఆదివాసీ రైతులకు త్వరిత గతిన పట్టాలు మంజూరు చేయాలని ఆయన అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారులు బీ.రాహుల్ రైతులతో సానుకూలంగా స్పందించి మాట్లాడుతూ .. త్వరలో తమ సమస్యలను పరిష్కరించేలా చర్యలు చేపడతానని రైతులకు ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు పీ.వెంకయ్య, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పోరేట్ శక్తులను తరిమేస్తేనే సింగరేణికి మనుగడ

- సింగరేణి సంస్థను నిర్వీర్యం చేసే కేంద్రం కుట్రలను తిప్పికొట్టాలి- కేంద్ర దిగిరాకుంటే నిరవధిక సమ్మె తప్పదు
- సింగరేణి బచావో ఉద్యమం ప్రజా ఉద్యమంగా మారాలి- బొగ్గుగనుల వేలంను నిరసిస్తూ చేపట్టిన కలెక్టరేట్ ముట్టడి విజయవంతం







కొత్తగూడెం, జూలై 5 - ప్రభాతవార్త: తెలంగాణకు తలమానికంగా ఉన్న సింగరేణి సంస్థను నిర్వీర్యం చేసే కేంద్ర ప్రభుత్వ కుట్రలను ఉద్యమం ద్వారా తిప్పికొట్టి సంస్థను పరిరక్షించుకోవాలని వామపక్ష, కార్మిక సంఘాల నేతలు పిలుపునిచ్చారు. బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం ఉపసంహించుకోవాలని, సింగరేణి సంస్థకు బేషరతుగా అప్పగించాలని డిమాండ్ చేస్తూ చేస్తూ వామపక్ష పార్టీలు, అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ ముట్టడించి నాలుగు గంటల పాటు నిరవధికగా ధర్నా చేశారు. కొత్తగూడెం రీజియన్ పరిధిలోని కొత్తగూడెం, కార్పోరేట్, మణుగూరు, ఇల్లెందు ఏరియాల నుంచి కార్మికులు, పార్టీల కార్యకర్తలు, వందలాదిగా తరలివచ్చి ధర్నాలో పాల్గొన్నారు. కేంద్ర నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూనత పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ, సీపీఐఎంఎల్ పార్టీల జిల్లా నాయకులు అవునూరి మధు, జాటోత్ కృష్ణ, ఏఐటీయూసీ నుంచి మిర్యాల రంగయ్య, సీఐటీయూ నుంచి మందా నర్సింహారావు, ఇఫ్టూ నుంచి యాకూబ్ షావలి, రాంసింగ్ మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశ సంపదను కొల్లగొట్టి కార్పోరేట్ పెట్టుబడి దారులకు దారాదత్తం చేసే కుట్రలు చేస్తోందని విమర్శించారు. ఇప్పటికే అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్‌కు అప్పగించిందని, తాజాగా బొగ్గు పరిశ్రమలను ప్రైవేట్‌పరం చేసే నిర్ణయం తీసుకుందన్నారు. కేంద్రం నిర్ణయంతో తెలంగాణలోని బొగ్గుబ్లాకులు అదానీ, అంబానీ లాంటి కార్పోరేట్ శక్తుల పరం కానున్నాయని, వీరిని తెలంగాణలో అడుగుపెట్టనీయబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు నరాటి ప్రసాద్, సలిగంటి శ్రీనివాస్, శంకర్, దమ్ములపాటి శేషయ్య, వంగా వెంకట్, వీరస్వామి, రాంగోల్, మల్లికార్జున్‌రావు, ఎన్‌వీ రమణమూర్తి, భూక్యా దస్రు, కొమారి హన్మంతరావు, గెద్దాడ నగేష్, జకునకల రాములు, పద్మజ, భూక్యా శ్రీనివాస్, రత్నకుమారి, ఎండీ నజీర్, బందం నాగయ్య, గోవిందు, గట్టయ్య, రాములు, ఐలయ్య, సీపీఎం, సీఐటీయూ నాయకులు మధు, బ్రహ్మాచారీ, లిక్కి బాలరాజు, అన్నవరపు సత్యనారాయణ, నఖి వీరన్న, సత్య, కొండబోయిన వెంకటేశ్వర్లు, లక్ష్మీ, వెంకటమ్మ, పద్మ, విజయగిరి శ్రీనివాస్, భూక్యా రమేష్, ఎంఎల్ పార్టీలు, ఇఫ్టూ సంఘాల నాయకులు గౌని నాగేశ్వరరావు, మధుసూధన్‌రెడ్డి, వెంకటమ్మ, ముత్యాల సత్యనారాయణ, వైవీ రెడ్డి, మోతుర్కూరి మల్లికార్జున్‌రావులు పాల్గొన్నారు.

# ప్రత్యేక తెలంగాణ సమరయోధులకు న్యాయం చేయాలి



కొత్తగూడెం టౌన్, - ప్రభాతవార్త: 1969 ప్రత్యేక తెలంగాణ సమరయోధులకు న్యాయం చేయాలని, అసలైన వారికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని 1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి.శాంతిరాం అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌ను కలిసి వినతి పత్రాన్ని అందించారు. నిజమైన ఉద్యమకారులను గుర్తించి వారికి 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్, హెల్త్‌త కార్డులు, బస్‌పాస్‌లు, రేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. కొంతమంది బోగస్ 1969 ఉద్యమకారులు తాము అనాడు ఉద్యమంం చేశామని ప్రభుత్వం, ప్రజలను మోసం చేస్తూనత స్వలాభం కోసం పనిచేస్తున్నారని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారన్నారు. ఈ కార్యక్రమంలో చింతలచెర్వు గెర్షోమ్, అనంతరెడ్డి, వందనపు సూర్యప్రకాశరావు, దాచేపల్లి వెంకటేశ్వర్లు, సత్తార్, విజయ్, వెంకటయ్య, వెంగళ కనకయ్య, గౌతమ్, చాంద్‌పాషారుక్, కేశనేని విశ్వనాథ్, ఆవుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బీఎంఎస్ ఉపాధ్యక్షుడిగా మొగిలిపాక రవి ఎన్నిక

## - ప్రకటించిన ఏబీకేఎంఎస్, బీఎంఎస్ నేతలు





కొత్తగూడెం, జూలై 5 - ప్రభాతవార్త: స్థానిక హెడ్డాఫీస్ ఏరియాలోని బీఎంఎస్ భవన్‌లో కొత్తగూడెం ఉపాధ్యక్షుడు మొగిలిపాక రవి అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఏబీకేఎంఎస్ కార్యదర్శి, జేబీసీసీఐ ట్రస్టు బోర్డు మెంబర్ మాధవ్‌నాయక్, ఎన్నికల అధికారిగా మండ రమాకాంత్, సంఘం సభ్యులు పవన్‌కుమార్, సంగం చందర్‌ల సమక్షంలో ఏరియా కమిటీ, పిట్ కమిటీల ఎన్నిక జరిగింది. దాదాపు 50 మంది బీఎంఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు. ఏరియా కమిటీ, పిట్ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా మొగిలిపాక రవి, కార్యదర్శిగా నాగప్రసాద్, జాయింట్ సెక్రటరీలుగా గంధం సతీష్, పిల్లి భరత్, డి.రవి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా రామకృష్ణ, మల్లరెడ్డి, బి.శంకర్, ఐత రవి, కోశాధికారిగా కాసర్ల మోహన్, కార్యాలయ కార్యదర్శిగా భీమా, వర్క్‌షాప్ పిట్ సెక్రటరీగా లిక్కి చంద్రశేఖర్, పీవీకే 5 పిట్ కార్యదర్శిగా నాగేశ్వరరావు, జేవీఆర్‌వోసీ శ్యాం, ఆర్‌సీహెచ్‌పీ శ్రీనివాస్, కిస్టారం ఓసీ ఉదయ్‌భాస్కర్, సమంత సీఎస్‌పీ సతీష్‌రెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఎంఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆపరేషన్ ముస్కాన్ టీం తనిఖీలు

జూలూరుపాడు, జూలై 5 - ప్రభాతవార్త: ఆపరేషన్ ముస్కాన్ టీంలో విధులు నిర్వహిస్తున్న సభ్యులు శుక్రవారం జూలూరుపాడులో తనిఖీలు చేపట్టారు. బాలకార్మికులు ఎవరైనా పనులు చేపిస్తున్నారేమో అని పరిశీలించారు. మిర్చి నర్సరీలో ఒక బాలుడు పని చేస్తుండగా గమనించి మిర్చి నర్సరీ యజమాని బాదావత్ వాలియాపై, అరుణ టెక్స్‌టైల్స్ షాపులో సేల్స్ గర్ల్‌గా ఉన్న ఒక బాలికను గమనించి షాపు యజమాని అయిన బదావత్ చిన్న, వీర్యాలపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాల్సిందిగా అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మహ్మద్ షర్ఫుద్దీన్ ఫిర్యాదు చేశారు. ఎస్‌హెచ్‌వో తిరుపతిరావు కేసు నమోదు చేశారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ ఎక్స్‌అఫిషియో డైరెక్టర్‌గా 'కొత్వాల'



కొత్తగూడెం, జూలై 5 - ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర సహకార మార్కెటింగ్ సమాఖ్య లిమిటెడ్ ఎక్స్ అఫిషియో డైరెక్టర్‌గా ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావును నియమించారు. హైదరాబాద్‌లోని టీజీ మార్క్‌ఫెడ్ కార్యాలయంలో శుక్రవారం పాలకవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన కొత్వాలను పాలకవర్గం సభ్యులు ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి, వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మేనేజింగ్ డైరెక్టర్ సత్యనారాయణరెడ్డిలతో పాటు మార్క్‌ఫెడ్ పాలకవర్గ సభ్యులు కొత్వాలను అభినందించారు. అనంతరం పాలకవర్గ సభ్యులు సమావేశం నిర్వహించారు.

**- మంత్రుల సహకారంతోనే : కొత్వాల**



మార్క్‌ఫెడ్ డైరెక్టర్‌గా తన నియామకానికి ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,, వ్యవసాయ, సహకార శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు సహకరించారని, వారికి ధన్యవాదాలు తెలుపుతున్నానని కొత్వాల అన్నారు. ఉమ్మడి జిల్లాల రైతాం గానికి డీసీఎంఎస్ పాలకవర్గం సభ్యులు కొత్వాలకు కృతజ్ఞతలు తెలిపారు.

# కొత్తగనులను సింగరేణికే కేటాయించాలి




కొత్తగూడెం, జూలై 5 - ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోని కొత్త గనులను సింగరేణి కేటాయించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాలరీస్ ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆంతోటి నాగేశ్వరరావు నాయకత్వంలో కొత్తగూడెం సింగరేణి హెడ్డాఫీస్ ఎదుట శుక్రవారం ఒకరోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. దేశ వ్యాప్తంగా త్వరలో నిర్వహించబోయే బొగ్గు బావుల వేలం జాబితా నుంచి సింగరేణి పరిధిలోని శ్రావణపల్లి బొగ్గు బావిని తొలగించి నామినేషన్ పద్ధతిలో సింగరేణికే శ్రావణ పల్లిని కేటాయించాలని డిమాండ్ చేశారు. గత 130 సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణికి కావాల్సినంత నైపుణ్యత, పెట్టుబడి, యంత్ర పరికరాలు, అనుభవం ఉందని, కార్మికులు, అధికారులు, ఇతర అన్ని సౌకర్యాలు సింగరేణి ఉన్నాయని అన్నారు. సింగరేణి మూతపడితే కార్మికుల భవితవ్యం అగమ్యగోచరంగా మారుతుందని, ముఖ్యంగా కారుణ్య నియామకాలతో ఉద్యోగాలలో చేరిన యువ కార్మికుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని అన్నారు. లాభాల్లో విరాజిల్లుతున్న సింగరేణి సంస్థను ముందుకు నడిపించే బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని అన్నారు. ఈకార్యక్రమంలో రిటైర్డ్ జీఎం అందెల ఆనందరావు, ఎంవీ రావు, బందెల విజేందర్, మధుసూదన్ రావు చిన్ని, చక్రపాణి, ఎం.శ్రీనివాస్, భద్రయ్య, వెంకటేశ్వర్లు, సురేష్, శ్రీనివాస్, కుంచం వెంకటేశ్వర్లు, రామారావు, మురళీకృష్ణ, నాగరాజు, తోట రవి, శ్రీనివాస్, కేశవరావు, ఈశ్వర్‌లాల్, మంద హనుమంతు, గుడివాడ సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.

# కష్టాల్లోనూ ఆయన వెంటే నమ్మిన బంట్లు ఈ నాయకులు...

## - పొంగులేటి ఆదేశిస్తే అహర్నిశలు శ్రమిస్తారు...- ఎమ్మెల్సీల చేరికలో కీలకపాత్ర

## - ఆళ్ల మురళి, త్రివేదిలను అభినందించిన సీఎం రేవంత్‌రెడ్డి

**కొత్తగూడెం, జూలై 5 - ప్రభాతవార్త:**
కష్టాల్లోనూ ఆయన వెంటే నమ్మిన బంట్లు ఈ నాయకులు.. పొంగులేటి ఆదేశిస్తే అహర్నిశలు శ్రమిస్తారు... ఎమ్మెల్సీ చేరికలో కీలకపాత్ర... కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ ఎన్నికల్లో సీపీఐ గెలుపు కోసం శ్రమించిన వైనం ఆళ్ల మురళి.. త్రివేదిలను స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు అభినందించారు... ఆయన సంతోషంలో ఉననప్పుడు ఆయనతోనే ఉన్నారు.. కష్టాల్లో ఉన్నప్పుడు మాకెందుకులే అని వదిలిపోలేదు... కష్టమైనా, సంతోషమైనా పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితోనే అనుకున్నారు. ఆ తరహాలోనే నమ్మిన బంట్లుగా ఉన్నారు... బీఆర్ఎస్ ప్రభుత్వంలో పొంగులేటితో పాటు ఆయన అనుచరులను ఇబ్బందులకు గురి చేసినా ఆ ఇబ్బందులను ఎదుర్కొని నిలబడ్డారు కొత్తగూడెం నాయకులు. పొంగులేటి ఆదేశిస్తే చాలు పని ఎంతటి కష్టమైనా సరే ఇబ్బందులు ఉన్నా సరే ఆ పనిని పూర్తి చేసుకొస్తారు... ఈ నాయకులు. అందుకే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి పొగులేటి శ్రీనివాసరెడ్డిలు ఈ నాయకులను అభినందించారు. ఎమ్మెల్సీలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునే బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంరతి పొంగులేటికి అ్పగించారు. ఆదేశాలు అందిన వెంటనే





రంగంలోకి దిగిన మంత్రి పొంగులేటి చేరికల బాధ్యతలను తనతో పాటు కొత్తగూడెంలో నమ్మిన బంట్లుగా ఉన్న ఆళ్ల మురళి, నాగేంద్ర త్రివేది, తూము చౌదరిలను రంగంలోకి దించారు. అప్పగించిన పనిని విజయవంతంగా పూర్తి చేశారు. ఈ పనే కాకుండా పొంగులేటి వీరికి అప్పగించే ఏపనైనా, ఎన్ని కష్టాలైనా అధిగమించి పనిని విజయవంతంగా పూర్తి చేస్తుంటారు ఈ నాయకులు. అందుకే పొంగులేటికి నమ్మిన బంట్లుగా ఉన్నారని అనుకుంటున్నారు. కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు గత ఎన్నికల్లో సైతం కొత్తగూడెం ఎమ్మెల్యే స్థానం పొత్తులో భాగంగా సీపీఐకి కేటాయించగా పొంగులేటి ఆదేశాల మేరకు సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు గెలుపు కోసం అహర్నిశలు శ్రమించారు ఈ నాయకులు. ఆళ్ల మురళి, నాగేంద్రత్రివేణి, తూము చౌదరిలతో పాటు మరికొంతమంది కూనంనేని గెలుపు కోసం తమకు అప్పగించిన బాధ్యతను విజయవంతంగా పూర్తి చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో సైతం తీన్మార్ మల్లన్న గెలుపు కోసం వారికి అప్పగించిన బాధ్యతను విజయవంతంగా నిర్వహించారు. సింగరేణి ఎన్నికల్లో కార్పోరేట్ ఏరియాతో పాటు కొత్తగూడెం ఏరియా ఐఎన్‌టీయూసీ గెలుపులోను వీరు కీలకపాత్ర పోషించారు. ఎంపీ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి గెలుపు కోసం చెమటోడ్చి అత్యధిక ఓట్లు సాధించేలా కృషి చేయడంతో పాటు అప్పగించిన బాధ్యతను పూర్తిస్థాయిలో నిర్వహించారు. అదే విధంగా ఎమ్మెల్సీల చేరికల్లో వారికి అప్పగించిన కొంత బాధ్యతను విజయవంతంగా పూర్తి చేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటిలు ఆళ్ల మురళి, నాగేంద్ర త్రివేదిలను అభినందించారు.

# రైతులతో మమేకమైన జిల్లా కలెక్టర్

## - పొలం గట్లపై రైతులతో నడక - నేలపై కూర్చొని రైతులు, అధికారులతో ముఖాముఖి

**తల్లాడ, జులై 05, ప్రభాతవార్త**
జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించాక తొలిసారిగా తల్లాడ మండలానికి విచ్చేసిన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రైతులతో మమేకమయ్యారు. రైతులతో కలిసి పొలం గట్లపై నడవడమే గాక, మధ్యలో బురద ఉండటంతో రైతులతో ఏ పంట వేస్తున్నారు, ఎంత దిగుబడి వస్తుంది, వెదజల్లే పద్దతికి నాట్లు వేసే పద్ధతికి ఎకరానికి ఎంత





వ్యత్యాసాం ఉంది, ఏప మందులు పిచికారి చేస్తున్నారని స్వయంగా రైతులతో మాట్లాడి తెలుసుకున్నారు. కలెక్టర్ పొలం సందర్శించడం కోసం రాగా, సమీపంలోని ఓ రైతు నారు వెదజల్లే పద్ధతి పాటిస్తుండగా అక్కడకు వెళ్ళి పరిశీలించారు. సమీపంలోని పొలం గట్టుపై ఓ వైపు వ్యవసాయ శాఖ అధికారులను మరో వైపు రైతులతో నేల మీద కూర్చొని రైతులతో ముఖాముఖి చర్చలు జరిపారు. సాధారణంగా కలెక్టర్ వస్తున్నారంటే మండల స్తాయి అధికారులతో పాటు, ఎస్సై హడావిడి చేయడం సర్వసాధారణం కాగా, శుక్రవారం కలెక్టర్ వస్తున్న విషయం మండల స్థాయి అధికారులకు కనీసం సమాచారం లేకపోగా కేవలం వ్యవసాయ శాఖ అధికారులు మాత్రమే కలెక్టర్ పర్యటనలో పాల్గొన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వచ్చేలా కృషిచేయాలని కలెక్టర్ రైతులను కోరారు. ఈ సందర్భంగా దాదాపు గంటన్నర పాటు కలెక్టర్ అటు రైతులు, జిల్లా వ్యవసాయ సంచాలకులు విజయనిర్మల, ఏడిఏ యు. నరసింహారావు, కెవికె. శాస్త్రవేత్త



రవికుమార్, ఏఓ ఎండి. తాజుద్దీన్, ఏఈఓ నరేష్ పాల్గొనగా రైతులు చల్లబోయిన నాగులు, నల్లగొర్ల నరసింహారావు, నల్లజాల శ్రీనివాసరావు, పాలవెల్లి రాము పాల్గొన్నారు.

## బురదలో షూ మోసిన కలెక్టర్ - కలెక్టరా.. మజాకా..?

**తల్లాడ, జులై 05, ప్రభాతవార్త**
సాధారణంగా కలెక్టర్ స్థాయి అధికారులు రోడ్డు ప్రక్కన ఉన్న పొలాలను సందర్శించడం సహజం. దీనికి భిన్నంగా కలెక్టర్ పొలం గట్లపై బురద ఉండగా ఆయన బూట్లను మోసుకుంటూ దాదాపు అరకిలోమీటర్ వరకు పొలాల్లో ఉన్న రైతులతో పాటు వెదజల్లే పద్ధతిని క్షుణ్ణంగా పరిశీలించడం చర్చనీయాంశంగా మారింది. రోడ్డు ప్రక్కన పామాయిల్ చెట్లు ఏపుగా పెరగడంతో ఆ యజమానిని రమ్మని కబురు పంపించి పాశంగులపాటి లక్ష్మీనారాయణ కలెక్టర్‌ను కలవగా వెల్‌డన్‌ను రైతు పాశంగులపాటి



లక్ష్మీనారాయణను అభినందించారు. పామాయిల్ చెట్లు చాలా ఎక్కువగా పెంచారని,ఎందుకు ఎంచాలిన్స వచ్చిందనిప్రశ్నించగా కోతుల బెడద ఎక్కువగా ఉండటం వలన ఆయిల్ పామ్‌పై దృష్టి సారించానని జవాబిచ్చారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చండ్రుగొండ**

## నూతన చట్టాలపై విద్యార్థులకు అవగాహన



**జూలూరుపాడు, జూలై 5 - ప్రభాతవార్త:**
భారత ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన చట్టాల గురించి జూలూరుపాడులోని సాధన జూనియర్ కాలేజీలో శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతీ ఒక్కరూ చట్టాల గురించి తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ ఇంద్రసేనారెడినడ, సాధన కాలేజీ అధ్యాపక సిబ్బంది, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ సమస్యను వెంటనే పరిష్కరించాలి- మోదుగు



**కొత్తగూడెం అర్బన్, జూలై 5 - ప్రభాతవార్త:**
ఎస్సీ వరీనగకరణ సమస్యను వెంటనే పరిష్కరించాలని, మాదిగలకు జనాభా దామాషా ప్రకారం ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ చేపట్టాలని మాదిగ జేఏసీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు డిమాండ్ చేశారు. కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లో ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి గత మూడు దశాబ్దాలుగా పరిష్కారం కానీ ఎస్సీ వర్గీకరణ సమస్యకు వెంటనే పరిష్కారం చేసి మాదిగలకు జనాభా దామాషా ప్రకారం వర్గీకరణ జరిగే విధంగా కృషి చేయాలని, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రులను కోరారు. శనివారం హైదరాబాద్‌లో రాష్ట్ర విభజన సమస్యల పరిష్కారం కోసం ఉభయ రాష్ట్రాల సీఎంలు రేవంత్‌రెడ్డి, నారా చంద్రబాబు నాయుడు జరిపే మీటింగ్‌లో అతి పెదనద సమస్య అయిన ఎస్సీ వర్గీకరణను పరిష్కరించి మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో కాశిమల్ల రమేష్, నరాల రాజేష్, నందు, మధు, విజయ్ కుమార్, వెంగళరావులు పాల్గొన్నారు.

## బూర్గంపహాడ్ ఎస్సై సుమన్ బదిలీ



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**
బూర్గంపహాడ్ ఎస్సై సుమన్ బదిలీపై కొత్తగూడెం సీసీఎస్‌కు వెళ్లారు. నూతన ఎస్సైగా రాజేష్ కొత్తగూడెం టూ టౌన్ నుంచి బదిలీపై రానున్నారు.

## ఆక్రమించిన దారిని పునరుద్ధరించాలని వినతి



*బోనకల్, జులై 05, ప్రభాతవార్త*

మండలంలోని మోటమర్రి గ్రామ పంచాయతీ దారిని కొంతమంది ఆక్రమించడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని మండల పరిషత్ కార్యాలయంలో తహసీల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఎంపిడిఓ లకావత్, ఎంపిఓ వివి.శ్రాస్తిలకు గ్రామస్తులు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ రెండేండ్లుగా దారి ఆక్రమించడంతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నామని, అనేక సార్లు మండలాధికారుల దృష్టికి తీసుకొచ్చామని తెలిపారు. సమస్యను పరిష్కరించాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లామని, పరిష్కరించాలని ఆయన అధికారులకు సూచించారని తెలిపారు. నేటికీ సమస్య పరిష్కారం కాకపోవడంలో అధికారుల నిర్లక్ష్యమేనని వాపోయారు. ఇప్పటికైనా సమస్య పరిష్కరించాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సిపిఐ నాయకులు మరీదు నాగేశ్వరరావు, మరీదు మల్లయ్య, గ్రామస్తులు మరీదు వెంకటేశ్వర్లు, గుడిద నాగమణి, మరీదు నర్సింహారావు, గుడిద తిరుపతిరావు, మరీదు రాము, తదితరులు ఉన్నారు.

## ఇందిరా డెయిరీ నిర్మాణ స్థల పరిశీలన



*బోనకల్, జులై 05, ప్రభాతవార్త*

మండల కేంద్రంలో ఇందిర డెయిరీ నిర్మాణ స్థలాన్ని అడిషనల్ కలెక్టర్ ఇన్‌ఛార్జీగా వ్యవహరిస్తున్న పిడి సన్యాసయ్య శుక్రవారం మండల అధికారులతో కలిసి నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇందిరా డెయిరీ నిర్మాణ స్థల సరిహద్దు చుట్టూ చెట్లను నాటించాలని, రైతులతో మరోపంట వేయకుండా మాట్లాడాలని, సరిహద్దు చుట్టూ చెట్లను నాటించే కార్యక్రమాన్ని వెంటనే ప్రారంభించాలని అధికారులకు సూచించారు. అనంతరం మండల కేంద్రంలో స్నేహాంజలి మండల సమాఖ్య కార్యాలయంలో ఇందిరా డెయిరీ గురించి మధిర నియోజకవర్గం 5 మండలాల ఐకెపి స్టాఫ్, వెటర్నరీ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎపిడి షేక్ నురుద్దీన్, మధిర పశు సంవర్ధశాక ఏడిఏ పుండరిబాబు, డిపిఎంలు దర్గయ్య, శ్రీణివాస్, శ్రీనివాసరెడ్డి, రేవతి, పద్మ తహసీల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఏపిడిఓ లకావత్ రాజు, గిర్దావర్ గుగులోత్ లక్ష్మణ్, ఎపిఎం యుద్దనపూడి పద్మలత, మండల పశువైద్యాధికారి ఎర్రగుంట్ల అన్వేష్, ఐదు మండలాల పశు వైద్యాధికారులు, ఎపిఎంలు, సిసిలు, ఇందిరా డెయిరీ అధ్యక్షురాలు అన్నపూర్ణ, కార్యదర్శి రమణ, కోశాధికారి లలిత, సభ్యులు లక్ష్మి, డైయిరీ ఎపిఎం లక్ష్మణ్, ఎపఇఓ బసవోజు కృష్ణకుమారి, ఈసి బండి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి పట్టివేత

*బోనకల్, జులై 05, ప్రభాతవార్త*



అక్రమ గంజాయి రవాణా చేస్తూ నలుగురు వ్యక్తులు పట్టుబడిన ఘటన మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. బోనకల్ ఎస్ఐ కె.మధుబాబు తన సిబ్బందితో బోనకల్ ఫ్లైఓవర్ బ్రిడ్జి రావినూతల గ్రామం వద్ద గల శ్రీ లక్ష్మి వే బ్రిడ్జి వద్ద వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలో రావినూతల నుంచి బోనకల్ వైపు వస్తున్న రెండు అనుమానస్పద స్కూటీలను ఆపి తనిఖీ చేయగా వారి వద్ద సుమారు 16.5 కేజీల గంజాయి పట్టుకున్నట్టు ఎస్ఐ తెలిపారు. మధిర సిఐ సంఘటనా స్థలానికి చేరుకుని వారిని విచారించగా ఆ నలుగురు వ్యక్తులు చిట్టిప్రోలు వంశీ, ఎండబాల వెంకట సత్యసాయి బాలాజీ, కోట జాన్‌వెస్లీ, ఆఫీసా నర్సింహా హైదరాబాద్‌కు చెందిన వ్యక్తులుగా తెలిపారు. ఈ గంజాయిని ఒడిస్సా రాష్ట్రంలోని కిండిగూడెం హైదరాబాద్‌కు అక్రమ రవాణా చేస్తున్నామని తెలిపారు. వారి వద్ద నుంచి రెండు మోటారు సైకిల్, సెల్‌ఫోన్లు బోనకల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న గంజాయిని మధిర సిఐ పంచనామా చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. అనంతరం వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఏఎస్ఐ కుటుంబానికి భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కు అందించిన సీపీ



*మధిరరూరల్, జూలై 5, ప్రభాతవార్త:*

ఇటీవల మృతిచెందిన మధిర రూరల్ పోలీస్‌స్టేషన్ ఏఎస్ఐ జి.వెంకన్న కుటుంబానికి రూ.8లక్షల భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కును శుక్రవారం ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ శాఖాపరంగా ఎటువంటి సహాయసహకారాలు అందించేందుకైనా పోలీసు అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. పోలీసు కుటుంబాలను అన్నివిధాలుగా ఆదుకుంటామని పేర్కొన్నారు.

## విద్యార్థులకు నోట్‌పుస్తకాల పంపిణీ



*మధిరరూరల్, జూలై 5, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని అల్లీనగరం ఎంపీపీఎస్ పాఠశాల విద్యార్థులకు పీవీఆర్ అండ్ ఎస్ వారి సహకారంతో శుక్రవారం నోట్‌పుస్తకాలు, పలకలు పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తెల్లమేకల శ్రీనివాసరావు మాట్లాడుతూ దాతల సహకారం తీసుకొని విద్యార్థులు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నోట్‌పుస్తకాలు, పలకలు అందజేసిన దాత పారుపల్లి వెంకటేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి బాబూరావు, అంగన్‌వాడీ టీచర్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి





*మధిరరూరల్, జూలై 5, ప్రభాతవార్త:*

ప్రస్తుత వర్షాకాలం సీజన్‌లో సంభవించే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మునిసిపల్ చైర్‌పర్సన్ మొండితోక లత, కమిషనర్ సీహెచ్.వేణు సూచించారు. ఖమ్మంజిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక మునిసిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్లు, శానిటేషన్, మెప్మా సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మంగళ, శుక్రవారాల్లో డ్రైడే, ఫ్రైడే కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వార్డు ఆఫీసర్లు ఎప్పటికప్పుడు వార్డుల్లో తిరుగుతుండాలన్నారు. ప్రజలు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో మేనేజర్ రవీంద్రకుమార్, మునిసిపల్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## బదిలీ ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలి



*ఎర్రుపాలెం, జూలై 5, ప్రభాతవార్త :*

ఇటీవల ఉపాధ్యా బదిలీలు, విద్యార్థుల నిష్పత్తికి అనుగుణంగా వారిని రిలీవ్ చేయకుండా పాత పాఠశాలలోనే కొనసాగించడం వల్ల బదిలీ అయ్యి కూడా ఉపయోగం లేకుండా ఉందని. ఆ పరిస్దితులను వెంటనే సరిదిద్దాలని వారి స్దానంలో విద్యా వాలంటీరలను నియమించి బదిలీ అయిన ఉపాధ్యాయులను తక్షణమే రిలీవ్ చేయాలని శుక్రవారం మండల అధ్యక్షులు బండారు నాగరాజు అధ్యక్షతన జరిగిన టీఎస్‌యుటీఎఫ్ ఎర్రుపాలెం మండల కమిటీ సమావేశంలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు అనుమోలు కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 41స్కూల్ అసిస్టెంట్ ఫోస్టులు ఖాళీగా ఉన్నవని, అలాగే ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల పోస్టులు 3ఖాళీగా ఉన్నవని దీనివల్ల విద్యా వ్యవస్థ కుంటుపడుతుందని వారు తెలిపారు. మండలంలో హైస్కూల్‌లో, ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్ధులు నిష్పత్తి కనుగుణంగా విద్యా వాలంటీరను తక్షణమే నియమించి విద్యావ్యవస్దను కాపాడాలని కోరారు. మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో వినతిపత్రం అందించి తక్షణమే బదిలీ అయిన ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని వారి స్దానంలో విద్యా వాలంటరీలను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బండారు నాగరాజు, మండల ఉపాధ్యక్షులు కంచర్ల శ్రీనివాసరావు, నీలం అజయ్‌కుమార్, బి పాండురాజు, టి వెంకటకృష్ణ, రవికుమార్, శశిధర్ నాయక్ పాల్గొన్నారు.

## ఎమ్మార్వోకు బీజేపీ వినతి



*ఎర్రుపాలెం, జూలై 5, ప్రభాతవార్త :*

నిరుద్యోగ సమస్యపై ఎర్రుపాలెం మండల ఎమ్మార్వోకు భారతీయ జనతా పార్టీ యువ మోర్చా ఆధ్వర్యంలో వినతిపత్రం శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిరుద్యోగులకు మొండి చెయ్యి చూపించారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలోనిరుద్యోగుల్ని మోసం చేశారు. గ్రూప్ వన్ క్వాలిపై అభ్యర్థుల 1,100 రేషియోలో, జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేయాలని, గ్రూప్ 2,3 ఫోస్టు పెంచాలని, మెగా డీఎస్పీ 25వేల ఫోస్టులు వెంటనే భర్తీ చేయాలని, భారతీయ జనతా పార్టీ యువ మోర్చా తరుపున ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఎర్రుపాలెం మండల అధ్యక్షుడు నూతక్కి నర్సింహారావు, ఖమ్మం జిల్లా దళజత మోర్చా ప్రధాన కార్యదడర్శి దేవరకొండ కోటేశ్వరరావు, ఎర్రుపాలెం బీజేవైఎమ్ అధ్యక్షుడు కన్నా రామకృష్ణ ఆద్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నూతన నర్సింహారావు, దేవరకొండ కోటేశ్వరరావు, కన్నా రామకృష్ణ, పిట్ల గోపాలరావు, రాము గౌడ్, కృష్ణారెడ్డి, కత్తి రవి, శ్రీకాంత్, సురేష్, మోహన్‌రావు, బుచ్చిబాబు, బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేటకు పోలీస్ సబ్ డివిజన్

**మున్సిపాలిటీ హోదా తెచ్చేందుకు పుంజుకున్న వేగం**
**సెంటర్ నుంచి స్టేషన్ తరలింపు**
**ఈ ప్రదేశంలో మున్సిపల్ కమర్షియల్ కాంప్లెక్స్**
**ఇండోర్ స్టేడియంకు స్థల సమీకరణ**
**పామాయిల్ రిఫైనరీ సాధనకు ప్రత్యేక కమిటి**
**అభివృద్ధిపై దృష్టిసారించిన ఎంఎల్ఏ జారె**



అశ్వారావుపేట-ప్రభాతవార్త

నియోజకవర్గ ప్రధాన స్థానమైన అశ్వారావుపేట పట్టణానికి ఆధునిక హంగులు పొదిగేందుకు శాసనసభ్యులు జారె.ఆదినారాయణ దృష్టి సారించారు. విజయం తరువాత ఇప్పటిదాకా ప్రతీ పల్లెనీ సందర్శించడానికే సమయం వెచ్చించిన ఆయన దశాబ్దాలుగా పేరుకుపోయిన సమస్యల పరిష్కారానికి నడుం కట్టడం గమనార్హం. జారె తీసుకున్న ఎజెండా పరిశీలిస్తే పట్టణానికి మంచి రోజులు వచ్చినట్లే. ముందుగా సెంట్రల్ లైటింగ్, ఖమ్మం-రాజమండ్రి భద్రాచలం ప్రధాన రహదారికి అటు ఇటు డ్రెయిన్ పనుల పునహప్రారంభం ఆహ్వానించదగ్గ పర్యవసానం. మెచ్చా నాగేశ్వరరావు మంజూరు తెచ్చారేగానీ, ఇంతలో ఎన్నికలు ప్రభుత్వాలు మారడాలు, నిధుల లేమి వంటి సమస్యలతో ఈ ప్రతిష్మాత్మక కార్యక్రమం ఆదిలోనే ఆగిపోయింది. ఈరోజునా అదే ఆర్థిక దుస్థితి ఉన్నప్పటికీ ఎంఎల్ఏ జారెతోపాటు, సీనియర్ నాయకులు జూపల్లి.రమేష్‌లు మరోమార్గాన్ని వెదికిపట్టుకుని ఈ వర్కునైతే ముందుకు నడుపుతున్నారు. ఇప్పటికే పనుల వేగం ఊపందుకున్నది. మరో ప్రధానమైన డెవలెప్ ఎమంటే.,అశ్వారావుపేటకు పోలీస్ సబ్‌డివిజన్ మంజూరు. త్వరలో ఎసిపి కార్యాలయం ఇక్కడే ఉండబోతున్నది. అంతేకాదు ప్రస్తుతం సెంటర్‌లో ఉన్న పోలీస్ స్టేషన్‌ని కూడా జంగారెడ్డిగూడెం రోడ్‌లోని పోలీస్ క్వార్టర్ల కు మార్చి అక్కడే ఎసిపి కార్యాలయం, సిఐ-ఎస్ఐ-కానిస్టేబుల్ క్వార్టర్లను కూడా అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించేందుకు ప్రణాళిక సిద్ధమైంది. ఇప్పుడున్న స్టేషన్ భవనం స్థానే మున్సిపల్ కమర్షియల్ కాంప్లెక్స్ తేవాలనేది ఆకాంక్ష. ఎప్పటినుంచో పెండింగ్‌లో ఉన్న మున్సిపాలిటీ ప్రతీపాదన కూడా కార్యరూపం దాల్చబోతున్నది. అతి త్వరలో ఈ ఫైల్‌ని క్లియర్ చేయించేందుకు జారె ఆదినారాయణ ముఖ్యమంత్రి స్థాయిలో కృషి చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. మొన్నటిదాకా నడిచిన పాత ఎంపిడిఓ కార్యాలయ ఆవరణని మున్సిపల్ కార్యాలయం కోసం వాడుకుంటారట. ఇటు కమర్షియల్ కాంప్లెక్స్-అటు కమీషనరేట్ భవనాలు పూర్తయితే ఈ సెంటర్ కళకళలాడిపోతుంది. దీంతోపాటే రాజమండ్రి రోడ్‌లో రాష్ట్రసరిహద్దు ప్రవేశ ముఖద్వారాన్ని ఆధునీకరించి చక్కని ఆర్చ్ పెట్టి, అక్కడినుంచి పామాయిల్ ప్యాక్టరీ దాకా సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుచేయాలని ఆలోచిస్తున్నారు. దీనికవసరమైన అంచనాలను తయారుచేసే పనిలో యంత్రాంగం ఉన్నది. అదేవిధంగా అశ్వారావుపేట పట్టణం మొత్తాన్నీ యూనిట్‌గా తీసుకుని డ్రెయిన్ వ్యవస్థ తీసుకురావాలని యోచిస్తున్నారు.

### మినీ స్టేడియం నిర్మాణానికి కౌంట్‌డౌన్

ఎన్నేళ్ళగానో స్థానిక యువత ఎదురు చూస్తున్న మినీ స్టేడియం అందుబాటులోకి రావడానికి కౌంట్‌డౌన్ మొదలయింది. ఇప్పుడున్న ఇరిగేషన్ క్వార్టర్ల ప్రదేశంలో ఆ చుట్టుపక్కలున్న పల్లెప్రకృతి వనపు స్థలంతో కలుపుకుని గరిష్ఠంగా ఐదెకరాల్లో స్టేడియం ఏర్పాటుకు అంతా సిద్ధమైంది. గడచిన రెండు రోజులుగా ఎంఎల్ఏ తో పాటు పార్టీ పెద్దలు జూపల్లి. రమేష్, పార్టీ అధ్యక్షులు తుమ్మా.రాంబాబు, తహశీల్దార్ వనం కృష్ణ ప్రసాద్‌ల నేతృత్వంలో సర్వేలు జరిపి, చివరికి తుది రూపం తెచ్చారు. 400మీటర్ల ట్రాక్ తో కూడిన ఇండోర్‌స్టేడియం చేతికందడానికి ఇంకెంతో కాలం పట్టదు. ఇక్కడే స్విమ్మింగ్ పూల్, క్రీడాకారుల వసతికోసం ప్రత్యేక సదుపాయాలు కూడా కల్పించనున్నారు. పలు పాఠశాలల్లోని పిఈటిల సలహా సంప్రదింపులతో ఈ మహత్కార్యం యువతకు దక్కనున్నది. పట్టణ పౌరుల మార్నింగ్ వాక్ కోసమూ ప్రత్యేక ఏర్పాట్లున్నాయి.

### పామాయిల్ రిఫైనరి ఏర్పాటుకూ యోచన

ఎన్నికల హామీలో భాగంగా ప్రకటించిన క్రూడ్‌పామాయిల్ రిఫైనరి ఏర్పాటుకోసం కూడా కృషిచేయనున్నారు. దీనికోసం నిపుణులతో సంప్రదించి, అవసరమైతే రాజధాని స్థాయిలో యత్నించి మంజూరు తెచ్చేందుకు కూడా సిద్ధపడుతున్నారు. ఇది సాకారమైతే వందలాదిమంది నిరుద్యోగులకు ప్రత్యక్ష పరోక్ష ఉపాధి కలుగుతుందనేది ఆలోచన. పైగా 80శాతానికి పైగా ఎఫ్ఎఫ్‌బి ఉత్పత్తి ఉన్న ప్రా ంతమైనందున ఇక్కడ కూడా రిఫైనరి స్థాపన అనివార్యమనే భావిస్తున్నారు.

### స్కిల్ డెవలెప్‌మెంట్ సెంటర్

విద్యావంతులైన నిరుద్యోగులకు వారి వారి నైపుణ్యప్రాతిపదికన శిక్షణ నిప్పించి, తగిన ఉపాధి అందించేందుకు స్కిల్ డెవలెప్‌మెంట్ సెంటర్‌ని కూడా ఇక్కడికి తెచ్చేందుకు ఎంఎల్ఏ తీవ్ర కృషి చేస్తున్నారు. అనేక ట్రేడ్స్‌లో ఇందులో ట్రెయిన్ చేస్తారు. ఇందుకోసం అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, సిబ్బంది నియామకం వంటి ప్రధాన అంశాలపై అధ్యయనం చేస్తున్నారు. ముందు స్థల సేకరణ చేసి అట్టిపెడితే ఇది కాస్త ఆలస్యమైనా మంజూరీ తెచ్చుకున్నప్పుడు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కి ఇబ్బంది ఉండదని భావిస్తున్నారు.

దొంతికుంట-కోనేరు చెరువులను ఆధునీకరించి సుందరీకరణ చేసి పట్టణ ప్రజలు సాయంవేళల్లో సేద తీరేందుకు మార్గాలు అన్వేషిస్తున్నారు. ఈసందర్భంగా ఎంఎల్ఏ ప్రభాతవార్తతో మాట్లాడుతూ.,పదవి శాశ్వతం కాదని, అది చేతులో ఉన్నప్పుడే ప్రతీ నిముషాన్ని వరంలా భావించి వీలైనంత మౌలిక అభివృద్ధి సాధించడమే తన ఆలోచనని అన్నారు.



## దివ్యాంగులను ప్రభుత్వం ఆదుకోవాలి

**కలెక్టరేట్ ఎదుట ధర్నా అనంతరం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌కు వినతి**

ఖమ్మం,జులై 5, ప్రభాతవార్త:

వికలాంగుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ మందకష్ణ మాదిగ పిలుపు మేరకు దివ్యాంగులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఖమ్మం జిల్లా కలెక్టర్ ఎదుట విహెచ్‌పిఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు బొజ్జ జీవరత్నం ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బొజ్జ జీవరత్నం ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విహెచ్‌పిఎస్ జాతీయ మహిళా అధ్యక్షరాలు సామినేని భవాని చౌదరి పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ముందు దివ్యాంగులకు ఆసరా ఫించన్ రూ. 4వేలనుండి రూ. 6వేలకు పెంచుతామని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని అలాగే ఆరు గ్యారంటీల పథకంలో వికలాంగులకు పాతినిధ్యం కల్పించాలని బస్సుసౌకర్యం, డబుల్ బెడ్ రూమ్స్, ఇండ్లు, ఇండ్ల స్థలాలు, తెల్లరేషన్ కార్డులు అమల్లో వికలాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలని అలాగే బ్యాక్‌లాక్ ఉద్యోగాలు ప్రతిశాఖలో ఉన్న ఖాళీలను వెంటనే భర్తి చేయాలని పెండింగ్‌లో ఉన్న ఆసరా పెన్షన్ మొత్తాన్ని ఇవ్వాలని కోరారు. వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాన్ని ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు, విహెచ్‌పిఎస్ జిల్లా కో-ఆర్డినేటర్ తురుగంటి అంజయ్య మాదిగ, నగర అధ్యక్షులు తురుగంటి రాముమాదిగ, ఎమ్మార్పీఎస్ నగర అద్యక్షులు బాకి శ్రీను మాదిగతో కలిసి అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పాలకీడు సీతారాములు, జిల్లా మహిళా అధ్యక్షురాలు సుజాత, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూలక్ష్మి, జిల్లా అధికార ప్రతినిధి గుడిబండ్ల సురేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఇనుప ఉపేందర్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీను, ఎంజెఎఫ్ జిల్లా నాయకులు మాగంటి శివకుమార్, జిల్లా నాయకులు తురుగంటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వరిసాగులో వెదజల్లే పద్దతిపై అవగాహన

రఘునాథపాలెం, జులై 5, ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంతాల్లోని సన్నచిన్నకారు రైతు వరిసాగులో వెదజల్లే పద్దతిపై రైతులు శాస్త్రవేత్తలు సూచించిన మేరకు మెళకువలు తెలుసుకోవాలని వైరా కృషి విజ్ఞాన కేంద్రం ప్రముఖ శాస్త్రవేత్త వి.రవికుమార్ అవగాహన కల్పించారు. శుక్రవారం రఘునాథపాలెం రైతు వేదిక నందు రైతులతో కూడిన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఖమ్మం డివిజన్ సహాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాసరావు వ్యవసాయ అధికారులు బలుసు కిశోర్‌బాబు, భూక్య తారాదేవి, ఇంటూరి భాస్కర్‌రావు, రైతులు వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

## నల్ల చట్టాలను రద్దు చేయాలని 3వ రోజు రిలే నిరహార దీక్షలు



ఖమ్మం లీగల్, జులై 5,ప్రభాతవార్త:

అమల్లోకి వచ్చిన నూతన నల్ల చట్టాలను రద్దు చేయాలని పలు న్యాయవాద సంఘాల నాయకులు డిమాండ్ చేస్తూ ఖమ్మం కోర్టు ప్రాంగణంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రిలే నిరహార దీక్షలను న్యాయవాదులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు నాందెడ్ల వెంకటలక్ష్మి, వనం కృష్ణవేణి,పలెవెల శ్రీలక్ష్మి, తన్నీరు లలిత, దేవరకొండ కళ్యాణి, రుద్రాక్ష దుర్గారాణి, వావిలాల ఆశ, బిల్లా క్రాంతి, కుమారి నాయుడు, కనకదుర్గా, సుజాత చౌహాన్, వీరు రిలే నిరహారదీక్షను చేపట్టారు. న్యాయవాదులకు జెడ్పి చైర్మన్ లింగాల కమలరాజు న్యాయవాదులకు సంఘీభావం తెల్పారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఏడునూతల శ్రీనివాసరావు, చింతనిప్పు వెంకట్ బిచ్చాల తిరుమలరావు, ఓరుగంటి శేషగిరిరావు, చింతల వెంకట్, పఠాన్, అమీర్‌ఖాన్, పి.దానయ్యా, ఆర్.పావెల్, ఆకుల శేఖర్‌బాబు, మేకల సుగుణ రావు, వెంకియా, మీసాల వెంకటేశ్వరరావు, పొట్లపల్లి విప్లవ్‌కుమార్, వివిధ లీగల్ సెల్ న్యాయవాదులు సీనియర్, జూనియర్,మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లా కలెక్టర్‌ను కలిసిన మేయర్

కార్పొరేషన్, జులై 5, ప్రభాతవార్త:



నగరంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా చేసి ప్రస్తుతం వనపర్తి జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆదర్శ్‌సురభి ఐఏఎస్ వివాహ వేడుక మహోత్సవ సందర్భంగా శుక్రవారం హైద్రాబాద్‌లో నానాకరాంగూడలో వారి నివాసంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొని నూతన వరుడు అయిన ఆదర్శ్‌సురభిని ఆశీర్వదించడం జరిగింది.

## ఆనాథలకు సూరజ్ దంపతులు అన్నదానం

**అభాగ్యులకు ఎస్ఐ చేయూత**

క్రైం ఖమ్మం, జులై 5, ప్రభాతవార్త:

పోలీస్ శాఖలో విధి నిర్వహణ పట్ల అంకితభావం చూపుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో నేను సైతం ముందు ఉంటానని ఆదర్శంగా నిలిచిన దంపతులు ఔదార్యాన్ని చాటుకున్నారు. ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ జి సూరజ్ తన జన్మదినోత్సవం సందర్భంగా శుక్రవారం దిక్కుమొక్కులేని ఆనాథలకు అన్నదానం నిర్వహించారు. నగరంలోని 2టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్నం పౌండేషన్ అన్నం సేవా ఆశ్రమంలో మతిస్థిమితం లేని మానసిక వికలాంగులకు పెద్ద ఎత్తున అన్నదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. అభాగ్యులను చేరదీసి సేవలందిస్తున్న అన్నం పౌండేషన్ అధినేత డాక్టర్ అన్నం శ్రీనివాసరావును ఈ సందర్భంగా ఎస్సై సూరజ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రవళిక, కుటుంబ సభ్యులు బానోతు ప్రమీల, శివలాల్, చరణ్,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# అవసరమైతే తప్పించుకుంటాను

## డిఐఈవో రవిబాబు

**మెడికల్ ఆకాడమీల బాగోతం రవిబాబు చుట్టు తిరుగుతుంది**

**డాక్టర్స్ మెడికల్ ఆకాడమీకి షోకాజ్ నోటిసులు జారీ**

**విద్యార్థుల పూర్తి వివరాలు తెలియజేయాలని ఆదేశాలు**

**ప్రభాతవార్తకు డిఐఈవో రవిబాబు వివరణ**



ఖమ్మం ప్రభాతవార్త:

ఖమ్మం కేంద్రంగా నీట్ పరీక్షల ర్యాంకుల మాటున కొనసాగుతున్న ఫీజుల మాఫియా ఆపై ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా కోట్లాది రూపాయలను ఫీజుల రూపంలో దండు కుంటున్న డాక్టర్స్ మెడికల్ ఆకాడమీ కోచింగ్ సెంటర్ వ్యవహారంపై ప్రభాతవార్త శుక్రవారం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కె.రవి బాబును వివరణ కోరారు. దీనిపై డిఐఈవో కె.రవిబాబు వివరణ ఇస్తూ పలు కీలక అంశా లను వెల్లడించారు. ఆకాడమీ, కోచింగ్ సెంటర్లకు ఎటువంటి అనుమతులు లేవని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలంటూ వారికి లేవని ఎక్కడా గుర్తింపు లేదని దీనిపై ఉన్నతస్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పుడు వారు కూడా ఆయా మెడికల్ ఆకాడమీలకు, కోచింగ్ సెంటర్లకు అనుమతులు లేవని స్పష్టం చేసినట్లు వివరించారు. ఇంటర్మీడియట్ రెగ్యులర్ విద్యార్థులు కాలేజిలకు వెళ్లకుండా ఆకాడమీల్లోనే తిష్టవేసి రాత్రింబవళ్లు సెంటర్‌లోనే బోజన వసతి సౌకర్యాలు పొందుతూ కోచింగ్ తీసుకుంటున్నట్లు వెల్లడి అయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నీట్ పరీక్షల మాటున కోట్లాది రూపాయల విద్యావ్యాపారం జరుగుతున్న తీరుపై అదే విధంగా అనుమతులు లేని ఆకాడమీలు కోచింగ్ సెంటర్ల వ్యవహారంపై ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కె.రవిబాబును ప్రభాతవార్త పలు ప్రశ్నలు సంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.


**ప్రభాతవార్త:** ఖమ్మంలో మెడికల్ ఆకాడమీలు, కోచింగ్ సెంటర్లు ఉన్నట్లు మీకు తెలుసా...?

**డిఐఈవో :** అటువంటి ఆకాడమీలు కోచింగ్ సెంటర్లు నడుస్తున్నట్లు తమ దృష్టికి వచ్చింది. పూర్తి వివరాలు సేకరిస్తున్నాం.

**ప్రభాతవార్త :** డాక్టర్స్ ఆకాడమీ, కోచింగ్ సెంటర్లు వంటి వాటికి ప్రభుత్వం ఏమైనా అనుమతులు ఇచ్చాయా...?

**డిఐఈవో :** ఇప్పటి వరకు అటువంటి అనుమతులు ఇవ్వలేదు. ఆకాడమీలు,కోచింగ్ సెంటర్లు స్వతహాగా నిర్వహించుకునేవే వాటికి ఎటువంటి అర్హతలు లేవు.

**ప్రభాతవార్త:** బహిరంగంగా ఆకాడమీ బోర్డులు పెట్టి విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మభ్యపెట్టి విద్యావ్యాపారం చేయడం నేరం కాదా..?



**డిఐఈవో :** ఇప్పటికే ఆయా ఆకాడమీలకు లిఖిత పూర్వకంగా తెలియ జేశాం. ఆకాడమీల పేరుతో బోర్డులు ఏర్పాటు చేయకూడదని కేవలం ట్యూ షన్ సెంటర్ పేరుతో నడిపించుకోవచ్చని ఆయన స్పష్టం చేశారు.

**ప్రభాతవార్త :** అనుమతులు లేని మెడికల్ ఆకాడమీలపై మీరు ఎటువంటి చర్యలు తీసుకున్నారు...?

**డిఐఈవో :** వార్త దినపత్రికలో గత రెండు రోజులుగా వరుస కథనాలను చదివాను. అందులో వాస్తవానికి దగ్గరగా ఉన్నాయి. ఇంటర్మీడియట్ విద్యార్థులు ఆకాడమీల్లో విద్యనభ్యసించడం చట్టరిత్యా నేరం. అటువంటి అంశాన్ని తీవ్రంగా పరిగణించి డాక్టర్స్ మెడికల్ ఆకాడమీతో పాటు మరికొన్ని ఆకాడమీలకు, మరికొన్ని కాలేజీలకు షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరిగింది.

**ప్రభాతవార్త :** షోకాజ్ నోటిసుతో సరిపో తుందా...? గతంలో కూడా ఇచ్చినట్లున్నారు...?

**డిఐఈవో :** షోకాజ్ నోటిసు జారీ చేయడమనేది తీవ్రంగా పరిగణించాల్సి న అంశం. అందులో భాగంగా అవతలి వారి నుంచి పూర్తి వివరాలు కావాలని ముందుగా లిఖిత పూర్వకంగా తెలియజేయడం జరుగుతోంది. మీ ఆకాడమీల్లో ఇంటర్మీడియట్ విద్యార్థులు ఎంత మంది విద్యను అభ్యసిస్తున్నారు..? వారి వివరాలు అదే విధంగా తల్లిదండ్రుల అనుమతితో మీరు ఏమైనా లిఖిత పూర్వకంగా పత్రాలు తీసుకొని ఉంటే వాటి వివరాలను తక్షణమే మాకు లిఖిత పూర్వకంగా తెలియజేయాలని జారీ చేసే షోకాజ్ నోటిసు. దీనిని నిర్లక్ష్యం చేసిన లేదా నిజాన్ని దాటవేసే ప్రయత్నం చేసిన రేపటి రోజున బలమైన సాక్షాదారాలు వెలుగులోకి వచ్చినప్పుడు దానికి వారి ఇచ్చిన సమాచారం మేరకు తప్పు అని వెల్లడయితే దానికి శాఖపరంగా తీసుకొనే చర్యలకు బాధ్యత వహించాల్సి ఉంటుంది.

**ప్రభాతవార్త :** మెడికల్ ఆకాడమీలకు మీరు పరోక్షంగా సహకరిస్తున్నట్లు వస్తున్న వార్తల్లో నిజమెంతా..?

**డిఐఈవో :** జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారిగా ఎవరికి ఎటువంటి సహకారాన్ని ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని ఇవ్వడం లేదు. ఒక వేళ తన ప్రమేయం ఉన్నట్లు గుర్తిస్తే దానికి సమాధానం చెప్పుకోగలను. అవసరమైతే తప్పించుకునే (ఎస్కేప్) ప్రయత్నం చేస్తాను. ఎందుకంటే ఆకాడమీలకు, కోచింగ్ సెంటర్లకు ఎటువంటి అనుమతులు ఉండవు. హైద్రాబాద్, విజయవాడ వంటి కేంద్రాల్లో అనేకమైన ఆకాడ మీలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వం వాటిపై నిబంధనలు విధించి అప్పుడు చర్యలు తీసు కుంటే బాగుంటుంది. తన పరిధిలో లేదు కను కనే తను తప్పించుకునేందుకు అవకాశం ఉం టుంది. ఇంటర్మీడియట్ విద్యార్థులు ఆకాడ మీ ల్లో విద్యనభ్యసిస్తే మాత్రం చర్యలు తీసుకుంటాం...

**ప్రభాతవార్త :** ఆకాడమీలలో మీరెందుకు తనిఖీలు చేయడం లేదు...?

**డిఐఈవో :** వార్త దినపత్రికలో వచ్చిన కథనాల ఆధారంగా అదే విధంగా తమకు అందిన ఫిర్యాదులను దృష్టిలో ఉంచుకొని ఎక్కడైతే అనుమతులు లేకుండా మెడికల్ ఆకాడమీలు, ఇతర కోచింగ్ సెంటర్లు నడుస్తు న్నాయో వాటి వివరాలను ఇప్పటికే సేకరించాం. ఇంటర్మీడియట్ విద్యార్థులు ప్రతిరోజు కాలేజికి వెళ్లకుండా ఆకాడమీల్లోనే తిష్టవేసి కోచింగ్ తీసుకుంటున్నట్లు అదే విధంగా కాలేజీల్లో అటెండెన్స్ లేకుండా కాలేజీల సహకారంతో ఆకాడమీలు వ్యవహరిస్తే తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తాం. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి రెవిన్యూ, పోలీస్, ఇతర అధికారులను సంయుక్తంగా ఒక కమిటిగా ఏర్పడి కలెక్టర్ ఆదేశాలనుసారం తనిఖీలు చేయడం జరుగుతుంది. లేదా ఉన్నతాధికారుల సూచన మేరకు ఏక్షణమైనా కోచింగ్ సెంటర్లపై దాడులు చేసే అవకాశాలు లేకపోలేదు. వాస్తవాలు వెల్లడయితే అకాడమీలపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కె.రవిబాబు వివరణ ఇచ్చారు.




**ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్**

## ఏఎస్సై కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేసిన పోలీస్ కమిషనర్

క్రైంఖమ్మం, జులై 5, ప్రభాతవార్త:



ఇటీవల మరణించిన మధిర రూరల్ పోలీస స్టేషన్ ఏఎస్సై జి.వెంకన్న కుటుంబ సభ్యులకు రూ. 8,00,000/- భద్ర త ఎక్స్‌గ్రేషియా చెక్కును శుక్రవారం పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ శాఖ పరంగా ఎటువంటి సహకారాలు అందించేందుకైన పోలీస్ అధికారులు అందుబాటులో ఉంటా రని అన్నారు. పోలీస్ కుటుంబాలను అదుకుంటామన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్సీ బాలసాని

కార్పొరేషన్, జులై 5, ప్రభాతవార్త:

నగరంలో నూతన కలెక్టర్‌గా నియమితులైన ముజామ్మిల్‌ఖాన్‌ను మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు బాలసాని లక్ష్మీనారాయణ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి పుష్పగుచ్చం అందజేశారు.

## జర్నలిస్టు పిల్లలకు ఇంటర్‌లో 50శాతం ఫీజు రాయితీ

**సర్కులర్ జారీచేసిన ఖమ్మం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కె.రవిబాబు**

ఖమ్మం, జులై 5, ప్రభాతవార్త:

జర్నలిస్టు పిల్లలకు ఇంటర్మీడియట్‌లో 50శాతం ఫీజు రాయితీ కల్పించాలని విజ్ఞప్తి చేస్తూ ఇటీవల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కె.రవిబాబు టియుడబ్ల్యూజె(టిజెఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్‌బాబు ఆధ్వర్యంలోని జర్నలిస్టుల బృందం వినతి పత్రం అందజేయడం జరిగింది. దీనికి స్పందించిన డిఐఈవో కె.రవిబాబు ఇంటర్మీడియట్ ప్రైవేట్ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న జర్నలిస్టు పిల్లలకు 50శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ సర్క్యులర్ జారీ చేశారు. సర్క్యులర్ కాఫీని ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్‌బాబుకు ఇంటర్మీడియట్ జిల్లా విద్యాశాఖ అధికారి రవిబాబు శుక్రవారం అందజేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని టియుడబ్ల్యూజె(టిజెఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్‌బాబు జర్నలిస్టులకు విజ్ఞప్తి చేశారు.

## కార్మికుల సమ్మెకు మద్దతు ప్రకటించిన ఖమ్మంనగర బిఆర్ఎస్ పార్టీ

కార్పొరేషన్, జులై 5, ప్రభాతవార్త:



ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి నందు పరిష్కృత సర్వజన ఒప్పంద కార్మికుల వేతనాలు గల నాలుగు నెలలుగా ఈ ప్రభుత్వం చెల్లించనందున సమ్మెకు దిగిన కార్మికులకు శుక్రవారం నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజుకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్షణమే వారి జీతభత్యాలు అందించాలని లేకుంటే కార్మికుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ అండగా ఉండి ఈ సమ్మె చేస్తున్న కార్మికులకు జీతభత్యాలు అందేంతవరకు పోరాటం చేస్తుందని తెలియజేశారు. గత 60సంవత్సరాల్లో ఎన్నడూ లేని విధంగా ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని గత తెలంగాణ ప్రభుత్వం కెసిఆర్ నాయకత్వంలో మెరుగపరిచి సకల సౌకర్యాలతో తీర్చిదిద్దడం ద్వారా పలుమార్లు కాయకల్ప ఆవార్డు అందుకున్న ఆసుపత్రిగా ఖమ్మం జిల్లా ఖ్యాతిని పెంచిన మన ప్రభుత్వ ఆసుపత్రి అని తెలియజేశారు. అటు ఆసుపత్రతిలో ఈ రోజు సమ్మెకు దిగినటువంటి కార్మికులు కూడా ఆనాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కెసిఆర్ నాయకత్వంలో వీరందరికి ఉద్యోగఅవకాశాలు కల్పించడం జరిగింది.మరి ఈనాడు ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం వారికి జీతభత్యాలు ఇవ్వకుండా వారి కుటుంబాలను రోడ్డును వేసే దుస్థితి తయారైందని వారు ఆరోపించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వారికి జీత భత్యాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌టియు నాయకులు మాతంగి అనిల్‌కుమార్, నెమలి కిషోర్, అద్దంకి ఆశోక్, కె.చిన్న వెంకన్న, బి.మమత, ఆర్.భవాని, జి.శైలజ, పోతుల నర్సింహారావు, తెనాలి నాగేశ్వరరావు, సిఐటియు నాయకులు విష్ణు, ఐఎఫ్‌టియు నాయకులు రామయ్య, బిఎస్‌పి జిల్లా అధ్యక్షుడు చెరుకుపల్లి నాగేశ్వరరావు, కార్మిక నాయకులు పాల్గొన్నారు.

## ర్యాగింగ్‌కు పాల్పడితే శిక్ష తప్పదు - మణుగూరు మెజిస్ట్రేట్ సూరిరెడ్డి



మణుగూరు, ప్రభాతవార్త, జులై 5 : కళాశాలల్లో విద్యార్థులు ఎవరైనా తోటి విద్యార్థులపై ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టరీత్యా శిక్ష తప్పదని మణుగూరు ప్రథమశ్రేణి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కె.సూరిరెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లీగల్‌ఎయిడ్ అథారిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన న్యాయచైతన్య సదస్సులో పాల్గొని మాట్లాడారు. ఇంటర్మీడియట్ విద్యలో ప్రతివిద్యార్థి తమ భవిష్యత్ లక్ష్యానికి పునాదులు వేసుకొని మంచి క్రమశిక్షణతో చదువుకోవాలన్నారు. విద్యార్థులు సత్ప్రవర్తనతో ఉండాలని, విద్యార్థులను వెడగొట్టేందుకు ర్యాగింగ్‌లకు పాల్పడితే ర్యాగింగ్ నిరోధక చట్టం కింద శిక్షలకు అర్హులు అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సయ్యద్ యూసఫ్, న్యాయవాదులు సర్వేశ్వరరావు, విజయారావు, కవిత, చొక్కయ్య, ఎం.శ్రీనివాసరావు, టి.భాస్కర్, రుద్ర వెంకట్, రవి, రాము, నాగార్జునరెడ్డి, పద్మావతి, బాబూరావు, సురేష్, నజీమ్‌కౌసర్, గీత, బ్రహ్మయ్య, కిరణ్‌కుమార్, కిరణ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వభూమిని ఆక్రమిస్తే చట్టరీత్యా చర్యలు



మణుగూరు, ప్రభాతవార్త, జులై 5 : మణుగూరు రెవెన్యూ గ్రామం అశోక్‌నగర్ సర్వేనెంబర్ 138లోని (విస్తీర్ణం) 2.20 గుంటల ప్రభుత్వభూమిని కొందరు గిరిజనేతరులు రియల్‌ఎస్టేట్ చేసే ఉద్దేశ్యంతో దురాక్రమణ చేశారని తమ దృష్టికి రాగానే హెచ్చరిక బోర్డు పెట్టినట్లు మణుగూరు తహశీల్దార్ రాఘవరెడ్డి శుక్రవారం తెలిపారు. ప్రభుత్వభూమిని ఆక్రమించాలని చూస్తే చట్టరీత్యా చర్యలు ఉంటాయని అన్నారు. ఎవరైనా అతిక్రమించి ప్రభుత్వభూమిలో ఏర్పాటుచేసిన బోర్డులను తొలగించాలని చూస్తూ చర్యలకు సిఫారసు చేయబడుతుందని ఆయన తెలిపారు.

## బొగ్గును సకాలంలో సరఫరాచేయాలి



మణుగూరు, ప్రభాతవార్త, జులై 5 : సంస్థ నిర్దేశిత లక్ష్యంమేరకు బొగ్గును ఉత్పత్తిచేసినంత మాత్రాన సరిపోదని డిమాండ్‌కు తగిన విధంగా వినియోగదారులకు సకాలంలో బొగ్గు సరఫరాచేయాలని జీఎం(సీహెచ్‌పీ) ఎం.తిరుమలరావు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఏరియాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఏరియా కేసీహెచ్‌పీ, పీకేఓసీ-2, పీకేఓసీ-4, మణుగూరుఓసీ లను సందర్శించి బొగ్గు రవాణా ప్రక్రియను, లోడింగ్ సిస్టం, బెల్ట్‌కన్వేయర్ సిస్టంను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బొగ్గు నాణ్యతకు అధికప్రాధాన్యం ఇవ్వడంతో పాటు ముందస్తు జాగ్రత్తలతో బొగ్గు రవాణా వ్యవస్థను పటిష్టపరచాలన్నారు. ఈ సందర్భంగా తొలిసారి మణుగూరు పర్యటనకు విచ్చేసిన జీఎం(సీహెచ్‌పీ) తిరుమలరావును ఏరియా అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్, అధికారులు లక్ష్మీపతిగౌడ్, ఎస్.రమేష్, వెంకట్రావు, వీరభద్రుడు, శ్రీనివాసమూర్తి, వెంగలరావు, మధునాయక్, అనురాధ, మధుసూదన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధే ధ్యేయం - అంతర్గతరోడ్లు అద్దంలా తయారు - పినపాక ఎమ్మెల్యే పాయం



మణుగూరు, ప్రభాతవార్త, జులై 5 : పినపాక ఏజెన్సీని అన్నిరకాలుగా అభివృద్ధిచేయడమే ధ్యేయమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండలం ముత్యాలమ్మనగర్ గ్రామపంచాయతీ పరిధిలో రూ.32లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన ఏడు సీసీరోడ్లను ప్రారంభించి మాట్లాడారు. ప్రతిగ్రామంలో అంతర్గతరోడ్లను అద్దంలా తయారుచేస్తానని అన్నారు. అంతర్గతరోడ్లతో పాటు సైడ్‌డ్రైన్లు, కల్వర్టులను నిర్మించేందుకు కొత్తగా ప్రతిపాదనలు తయారుచేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం నుంచి పెద్దఎత్తున నిధులు తీసుకువచ్చి త్వరలోనే పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. ప్రతిగ్రామంలోని సమస్యలను అధికారులు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు గ్రామాల్లో పర్యటించి పారిశుధ్యం పనులు చేపట్టేలా, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు పీఆర్‌డీఈ సైదులురెడ్డి, తహశీల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంఈవో వీరస్వామి, ఎంపీవో వెంకటేశ్వరరావు, సీడీపీవో జయలక్ష్మి, ఏఈ రామారావు, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, జి.కోటేశ్వరరావు, తరుణ్‌రెడ్డి, గణేష్‌రెడ్డి, శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆస్పత్రిలో ఎలక్ట్రీషియన్‌ను నియమించాలి - డీవైసీఎంవోకు టీబీజీకేఎస్ నాయకుల వినతి



మణుగూరు, ప్రభాతవార్త, జులై 5 : సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఆస్పత్రిలో మూడుషిఫ్టులకు ఎలక్ట్రీషియన్‌లను నియమించాలని కోరుతూ ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు నాగెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నాయకులు శుక్రవారం డీవైసీఎంవో మేరీకుమారిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పవన్‌కుమార్, ఇస్మాయిల్, దుర్గాప్రసాద్, కిరణ్, రేవన్, వినయ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చెక్‌బౌన్స్ కేసులో 6నెలలు జైలుశిక్ష

మణుగూరు, ప్రభాతవార్త, జులై 5 : తీసుకున్న అప్పు చెల్లించేందుకు ఇచ్చిన బ్యాంకుచెక్ బౌన్స్ అయిన కేసులో ముద్దాయికి 6నెలల జైలుశిక్షతో పాటు రూ.3లక్షల నష్టపరిహారం చెల్లించాలని మణుగూరు ప్రథమశ్రేణి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కంభపు సూరిరెడ్డి శుక్రవారం తీర్పునిచ్చారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మణుగూరు పట్టణానికి చెందిన చింతల రాజారామ్ అనే వ్యక్తి మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని గుత్తుల శ్రీనివాసరావు వద్ద జనవరి 2015వ సంవత్సరంలో రూ.3లక్షల నగదు అప్పుగా తీసుకున్నాడు. తీసుకున్న అప్పు చెల్లించేందుకు గాను రూ.3లక్షల విలువైన తన బ్యాంకు చెక్‌ను 2016 అక్టోబర్ 26న శ్రీనివాసరావుకు ఇచ్చాడు. నగదు చేసుకునేందుకు చెక్‌ను బ్యాంకులో వేయగా.. నగదు లేదంటూ బ్యాంక్ అధికారులు తిరిగి వెనుకకు ఇచ్చారు. దీంతో శ్రీనివాసరావు న్యాయవాది ద్వారా రాజారామ్‌కు లీగల్‌నోటీసులు జారీ చేసి కేసువేశారు. విచారణ జరిపిన మెజిస్ట్రేట్ నేరం రుజువైనందున రాజారామ్‌కు 6నెలల జైలుశిక్షతో పాటు నష్టపరిహారంగా రూ.3లక్షలు శ్రీనివాసరావుకు చెల్లించాలని తీర్పునిచ్చారు. ఫిర్యాది శ్రీనివాసరావు తరుపున న్యాయవాది రమణారెడ్డి కేసును వాదించారు.




## మణుగూరు.పినపాక, కరకగూడెం

## మావోయిస్టులకు వ్యతిరేకంగా వాల్ పోస్టర్స్



కరకగూడెం,ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలో పలు చోట్ల మావోయిస్టులకు వ్యతిరేకంగా పోస్టర్లు అంటించారు. అనంతరం, గొల్లగూడెం,మోతె,పద్మాపురం తధిర ప్రాంతాల్లో ఇవి కనిపించాయి.అమాయకుల ప్రాణాలు ఎన్ని తీసుకుంటారు.మావోయిస్టులు ఆదివాసి గ్రామల్లో అభివృద్ధికి అడ్డుపడుతున్నారని,అభివృద్ధి కావాలా ? మావోయిస్టులు కావాలా ? ఆదివాసి గ్రామాలలో మావోయిస్టులు గిరిజన ప్రజలను బెదిరిస్తూ బలవంతంగా పార్టీలో చేర్చుకుంటున్నారు.ఆదివాసీ గిరిజనులపై మావోయిస్టుల దౌర్జన్యం ఇంకెన్నాళ్లు ? అంటూ శుక్రవారం తెల్లవారుజామున పోస్టర్లు వెలిశాయి.వాల్ పోస్టర్లు ఎవరంటించారనే విషయం చర్చించుకుంటున్నారు.పోలీస్ శాఖ వారుఆరాతీస్తున్నారు. గ్రామాల్లో అనుమానిత వ్యక్తులు ఎవరైన కనిపిస్తే స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ రాజేందర్ తెలిపారు.

## ఇ.బయ్యారం ఎస్ఐగా రాజ్‌కుమార్

పినపాక, జులై 05, ప్రభాతవార్త



జిల్లా వ్యాప్తంగా జరిగిన ఎస్ఐల బదిలీలో ప్రస్తుతం ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న వెంకటప్పయ్య దుమ్ముగూడెం బదిలీపై వెళ్లారు. కాగా ఇ.బయ్యారం స్టేషన్‌కు ఎస్ఐ ఇ.రాజ్‌కుమార్ బదిలీపై వచ్చారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి వైద్యురాలు దుర్గాభవాని



పినపాక, జులై 05, ప్రభాతవార్త

మండల పరిధిలోని ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పినపాక ప్రాథమిక వైద్యశాల వైద్యులు దుర్గాభవాని అన్నారు. సీతంపేట గ్రామ పంచాయతీలోని విప్పలగుంపు వలస ఆదివాసీ గ్రామంలో శుక్రవారం వైద్యశిబిరంలో మాట్లాడుతూ టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ లాంటి వ్యాధులు సోకినపుడు తీసుకునే ఆహారం విషయంలో జాగ్రత్తలు వివరించారు. అనంతరం సిబ్బంది గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించి దోమల నివాసం ఉండే ప్రాంతాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టారు. గ్రామస్తులకు ఆరోగ్యపరమైన అంశాలపై అవగాహన కలిగించారు. చిన్న అనారోగ్య సమస్య వచ్చినా వెంటనే ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చి చికిత్స పొందాలన్నారు. అనారోగ్యం గురైనపుడు మాంసాహారాలకు దూరంగా ఉండాలని కోరారు. అనంతరం గ్రామాల్లో దోమలమందు పిచికారి చేయించారు. డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించారు. వైద్య శిబిరంలో ఎంఎ. వీరాస్వామి, పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు పంట పెట్టుబడి సాయాన్ని తక్షణమే అందించాలి



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో రైతులకు పెట్టుబడి సాయాన్ని వెంటనే అందించాలని బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు బావుసింగ్ అన్నారు. శుక్రవారం ఏ మేరకు వ్యవసాయ అధికారికి రైతులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పంటల సాగుకు ముందే రైతులకు పెట్టుబడి సాయాన్ని అందించేదని ఫలితంగా రైతులు తమ వ్యవసాయాన్ని ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేసుకునేవారని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం కమిటీలు, విచారణ, సలహాల పేరుతో పెట్టుబడి సాయాన్ని అందించకుండా తాత్సారం చేస్తుందని ఫలితంగా విత్తనాలు వేసి సాగుచేసుకుంటున్న రైతులకు పెట్టుబడి సాయం అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అంతేకాకుండా ఎన్నికల ముందు సీఎం రేవంత్ రెడ్డి ఎటువంటి షరతులు లేకుండా రుణమాఫీని అందరికీ చేస్తామని చెప్పి ఇప్పుబు కటాఫ్ తేదీలంటూ నిబంధనలు విధించడం సరికాదని పేర్కొన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం వెంటనే రైతులకు పెట్టుబడి సాయాన్ని అందించాలని, రుణమాఫీని అందిరికీ వర్తింప చేసి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు హరిప్రసాద్, హుస్సేన్, శంకర్, జాన్‌బాబు, మనోజ్, రమేశ్, మాన్య తదితరులు పాల్గొన్నారు.

# కోల్ బ్లాకుల వేలంను నిలిపివేయాలి: ఏఐటీయూసీ




**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోల్ బ్లాకుల ప్రయివేటీకరణను వెంటనే విరమించాలని సింగరేణి భవిష్యత్తును కాపాడాలని ఏఐటీయూసీ ఏరియా బ్రాంచి కార్యదర్శి ఎండీ.నజీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు దాసరి రాజారాం అన్నారు. శుక్రవారం బొగ్గుబ్లాకుల వేలంను నిలిపివేయాలని కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో బాగంగా ఇల్లెందు నుంచి నాయకులు పాల్గొనేందుకు బయలుదేరిన నేపథ్యంలో ముందుగా పట్టణంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లాభాల్లో ఉన్న సింగరేణిని ప్రయివేటీకరణ చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. కేవలం పెత్తందారులకు, కార్పోరేట్ శక్తులకు దోచిపెట్టేందుకే కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాకుల ప్రయివేటీకరణ కుట్రను చేస్తుందని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఈ వేలంను వ్యతిరేకించి బహిష్కరించాలని లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని అన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, పట్టణ మండల కార్యదర్శులు బందం నాగయ్య, ఉడుత ఐలయ్య, టిజెఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోత్ కృష్ణ, కొంగర వెంకటేశ్వర్లు, జయరాజ్, బానోత్ బాలాజి, బొప్పిశెట్టి సత్యనారాయణ, వడ్ల శ్రీనివాస్, షెక్ వలి, చెరకు సారయ్య, సాంబమూర్తి, తిరుమలరావు, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అనుబంధ సంఘం రాష్ట్ర వైస్‌చైర్మెన్‌గా ఖాజాగౌస్



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అనుబంధ అఖిల భారత అసంఘటిత, సంఘటిత రంగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర వైస్ ఛైర్మెన్‌గా ఎం.డి.ఖాజా గౌస్‌ను నియమిస్తూ నేషనల్ ఛైర్మెన్ మెంబర్ ఆఫ్ పార్లమెంట్ ఉదిత్ రాజ్ ఉత్తర్వులను జారీ చేశారు. శుక్రవారం ఈ మేరకు ఖాజా గౌస్‌కు నియామక పత్రాలను సైతం అందజేసి శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ మేరకు రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, పొంగులేటి శ్రీనివాస్ ఖాజా గౌస్‌ను అభినందించారు. సంఘం రాష్ట్ర ఛైర్మెన్ కౌశల్ సమీర్‌కు రాసిన లేఖలో ఖాజా గౌస్ నియామకాన్ని తెలిజేస్తూనే అసంఘటిత, సంఘటిత ఉద్యోగుల సంఘం అభివృద్ధికి తగిన బాధ్యతలను అప్పజెప్పాలని సూచించారు. ఈ సందర్భంగా ఖాజా గౌస్ మాట్లాడుతూ తనకు ఇచ్చిన ఈ అవకాశాన్ని సంఘం నియమనిబంధనల మేరకు కార్మికుల శ్రేయస్సు, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సంఘం అభివృద్ధికి శక్తివంచన లేకుండా బాధ్యతాయుతంగా పనిచేస్తానని తెలిపారు. ఖాజా గౌస్‌కు పలువురు కాంగ్రెస్ నేతలు శుభాకాంక్షలను తెలియజేశారు.

# ఆర్టీసి ఎస్‌డబ్ల్యూఎఫ్ నేత రాంబాబు మృతికి యూనియన్ ఘన నివాళులు



**కార్పొరేషన్, జులై 5, ప్రభాతవార్త:** ఆర్టీసీ ఖమ్మం డిపో ఉద్యోగి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) ఖమ్మం రీజియన్ సహాయ కార్యదర్శి అయినాల రాంబాబు ఆకస్మిక మరణం పట్ల స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం రీజియన్ డిపో కమిటీలు సంతాపం ప్రకటించాయి. గురువారం రాత్రి తుదిశ్వాస విడిచిన రాంబాబు భౌతిక దేహన్ని ఖమ్మం శ్రీశ్రీ 2టవర్స్‌లో ఉంచారు. శుక్రవారం మధ్యాహ్నం ఆయన భౌతిక దేహన్ని సందర్శించి పూలమాలతో యూనియన్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. రాంబాబు భౌతిక దేహం దగ్గర జోహార్ కామ్రేడ్ అయినాల రాంబాబు జోహార్ జోహార్ అంటూ యూనియన్ నాయకులు నినదించారు. సుదీర్ఘకాలం ఆర్టీసీలో కండక్టర్‌గా పనిచేసిన రాంబాబు ఈ నెలలోనే రిటైర్ కావాల్సి ఉందని ఆయన ఆకస్మిక మరణం అత్యంత బాధాకరమన్నారు. ఈ శోకసమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని దివంగత రాంబాబు భార్య ప్రమీల, కుమారుడు సాకేత్‌లకు యూనియన్ నాయకులు సూచించారు. ఈసందర్భంగా రాంబాబుతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రంశెట్టి వెంకటేశ్వర్లు, రీజినల్ కమిటి ప్రచార కార్యదర్శి తోకల బాబు, ఖమ్మం డిపో కమిటి కార్యదర్శి గుగ్గిళ్ల రోశయ్య, కోశాధికారి సరిత, సీనియర్ నాయకులు మిరియాల వెంకటేశ్వర్లు, ఆర్టీసి ఉద్యోగుల పొదుపు పరపతి సహకార సంఘం ప్రతినిధి గుండు మాధవరావు తదితరులు పాల్గొన్నారు.




ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ఇలా నీరు నిలిస్తే నడిచేదెట్టా సారూ!



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** ఇల్లెందు పట్టణంలోని పాతబస్టాండ్ నుంచి నెం.2బస్తీకి వెళ్లే దారిలో ఇటీవల ఫూట్‌పాత్ సీసీ రహదారిని సరిగా వేయకపోవడం వల్ల వర్షం నీరు నిలిచి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి ఎండి.నజీర్ అహ్మద్ అన్నారు. రాకపోకలకు అంతరాయంగా గుంతలలో నిలిచిన వర్షం నీటిని చూపిస్తూ ఆయన మాట్లాడారు. ఈ రహదారి మార్గం ద్వారా రోజు వేలాది మంది కాలినడకన, ద్విచక్రవాహనాల ద్వారా వెళ్తుంటారని ఈ బురదనీటిని దాటి ఎలా వెళ్లాలని ప్రశ్నించారు. అంతే కాకుండా క్యూరింగ్ కోసం వేసిన పీచు సైతం గుట్టలమాదిరిగా పేరుకుపోయి దుర్వాసన వస్తుందని ఫలితంగా ఆ పీచుపై నడిచేందుకు అనేక ఇబ్బందులు ప్రజలు పడుతున్నారని ప్రతి రోజు పురపాలక చెత్తసేకరణ ట్రాక్టర్ వస్తున్నప్పటికీ పీచును తొలగించేవారే కరువయ్యారని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి నిత్యం వేలాది ప్రయాణించే ఈ రహదారి మార్గంలో నిరునిలవకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## వర్షా కాలంలో దోమల నివారణకు ఫాగింగ్



**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:** వర్షాకాలంలో ప్రబలే వ్యాధులకు కారణమైన దోమల నివారణకు ఫాగింగ్ చేయిస్తున్నట్లు 19వ వార్డు కౌన్సిలర్ పత్తి స్వప్న తెలిపారు. శుక్రవారం వార్డులో దోమల నివారణకు ప్రత్యేకంగా పురపాలక సిబ్బందితో ఫాగింగ్ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంటి ఆవరణలో నీరు నిలిచే విధంగా ఎటువంటి వస్తువులను ఉంచకూడదని సూచించారు. చెత్తా చెదారాన్ని ఎక్కడ పడితే అక్కడ వేయకుండా పురపాలకం అందించిన తడి, పొడి చెత్తబుట్టలలో వేరుచేసి వేయాలని ఫలితంగా పారిశుద్ధ్య లోపం లేకుండా ఉంటుందని తెలిపారు. వర్షం నీరు నిలువడం వల్ల ఆ నీటిలో దోమలు ఆవాసంగా ఏర్పాటు చేసుకుని వాటి వ్యాప్తిని పెంచుకునే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. వార్డులో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

## ఇండోర్ స్టేడియం కొరకు స్థల పరిశీలన



అశ్వారావుపేట రూరల్, జూలై 5 (ప్రభాతవార్త):
మండల కేంద్రం అశ్వారావుపేటలో ఇండోర్ స్టేడియం కొరకు శుక్రవారం స్థల పరిశీలన చేశారు. క్రీడాకారుల సౌకర్యార్థం కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా క్రికెట్ ఇండోర్ స్టేడియం మంజూరు చేయగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో స్థలాన్ని పరిశీలించి కొలతలు వేశారు. కొలతలు వేసిన నివేదికను అధికారులకు పంపి త్వరలోనే పనులు ప్రారంభించి క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జూపల్లి రమేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి -కలుషిత నీరు త్రాగవద్దు

-దోమతెరలు ఉపయోగించండి

-కొరకట్‌పాడు గ్రామస్తులకు దోమతెరలు పంపిణీ

-గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించిన సీఐ

చర్ల, ప్రభాతవార్త :



మండలంలోని మారుమూల గిరిజన గ్రామం కొరకట్‌పాడులో శుక్రవారం ఉదయం పోలీసులు కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఇంటిని పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. అనంతరం గ్రామస్తులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సీఐ రాజువర్మ గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు. వర్షాకాల సీజన్ కారణంగా డెంగ్యూ, మలేరియా వంటి విషజ్వరాలు ప్రబలే అవకాశం ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కలుషిత నీరు త్రాగవద్దని కాచి చల్లార్చిన నీటినే త్రాగాలని గ్రామస్తులకు సూచించారు. వర్షాకాలంలో గ్రామస్తులకు ఎటువంటి ఇబ్బంది కలిగినా పోలీసుల దృష్టికి తీసుకువస్తే మీ సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. గ్రామంలోకి కొత్త వ్యక్తులు వస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని, అదేవిధంగా నిషేధిత మావోయిస్టులకు ఎలాంటి సహాయ సహకారాలు అందించవద్దని గ్రామస్తులకు సూచించారు. జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ ఆదేశాల మేరకు గ్రామంలోని 40 కుటుంబాలకు ఉచితంగా దోమతెరలు పంపిణీ చేశారు. ఈ దోమతెరలను ఉపయోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై నర్సిరెడ్డి, సీఆర్‌పీఎఫ్ స్పెషల్ పార్టీ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## స్టేట్ టాపర్‌గా సర్వజ్ఞ విద్యార్థి

ఖమ్మం విద్యావిభాగం, జూలై 5, (ప్రభాతవార్త):
నగరంలోని వీడీయోస్ కాలనీ సర్వజ్ఞ పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న అక్షయ రుత్విక్‌ను ఇండియన్ టాలెంటెడ్ ఒలంపియాడ్ రాష్ట్రస్థాయి పోటీలో మొదటి బహుమతి గెలుచుకున్నాడు. సర్వజ్ఞ పాఠశాల డైరెక్టర్ ఆర్.వి.కె.నాగేంద్రకుమార్



తన విద్యార్థి అక్షయ రుత్విక్ రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించడం పట్ల సంతోషంగా ఉందని అన్నారు. విద్యార్థుల సృజనాత్మకతను ప్రతిభను విద్యార్థి దశలోనే గుర్తించి వారి భవిష్యత్తు కోసం వారిని ప్రోత్సహించడం ద్వారా విద్యార్థుల ఆశించిన లక్ష్యాన్ని సాధించడంలో సర్వజ్ఞ పాఠశాల ముందంజలో ఉంటుందన్నారు. హైదరాబాద్‌లో జరిగిన ఇండియన్ టాలెంట్ ఒలంపియాడ్ అవార్డు ప్రధాన వేడుకలో పాల్గొన్న సర్వజ్ఞ స్కూల్ విద్యార్థి రాష్ట్ర స్థాయి గణితశాస్త్ర విభాగంలో జ్ఞాపికను, ప్రశంసా పత్రాన్ని స్కాలర్‌షిప్ అందుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి.అరుణదీప్తి, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులను అభినందించారు.

## ఉచిత హోమియో మందులు పంపిణీ



దమ్మపేట రూరల్ ,జూలై 05 ప్రభాతవార్త :
మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రజలకు ఉచితంగా హోమియో మందులు పంపిణీ చేశారు. ప్రతి శుక్రవారం స్థానికంగా ఉన్న అయ్యప్ప స్వామి ఆలయంలో వారాంతపు అన్నదానం చేపిస్తున్న ఆలయకమిటీ చైర్మన్ పసుమర్తి రామభద్రరావు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఖమ్మం పట్టణానికి చెందిన హోమియో ప్రత్యేక వైద్యులు నాగేంద్ర బాబు ఈ మందులను గ్రామస్తులకు అందించారు. ప్రతి రోజు ఉదయం పరిగడుపున మాత్రలు తీసుకొని ,అర్ధగంట వరకు మరే ఇతర ఆహార పదార్థాలను తీసుకోకుండా ఉంటే ప్రజలకు ఎటువంటి డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా వంటి సీ.నల్ వ్యాధులు ప్రబల కుండా ముందస్తు జాగ్రత్త గా ఈ మందులను పంపిణీ చేస్తున్నామన్నారు. దాదాపుగా 6 నెలల పాటు ఈ మందుల ప్రభావంతో వ్యాధులు ప్రబలకుండా ఉంటాయన్నారు. వచ్చే మంగళవారం వాసవీ భవన్ లో ఈ మందులతో పాటుగా మరికొన్ని ఇతర వ్యాధులకు సంబంధించిన హోమియో మందులను ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు పి.వి.సుబ్బారావు, దారా యుగంధర్, వజ్రపు లక్ష్మీనారాయణ, పసుమర్తి కుసుమా, పసుమర్తి సత్యనారాయణ, చెన్న కేశవరావు,అవినాష్ ఉపాధ్యాయ పండితులు తదితరులు ఉన్నారు.

## పేటలో విశ్వహిందు పరిషత్ ప్రఖండ సమావేశం




అశ్వారావుపేట రూరల్, జూలై 5 (ప్రభాతవార్త):
మండల కేంద్రం అశ్వారావుపేటలో విశ్వహిందు పరిషత్ ప్రఖండ సమావేశాన్ని శుక్రవారం స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో నిర్వహించారు. జంగాల రాము అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఖమ్మం విభాగ్ సంఘటన కార్యదర్శి గడిదేశి వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ షష్ఠ్యబ్ది ఉత్సవాల సందర్భంగా బస్తీ కమిటీలు, గ్రామ కమిటీలు నిర్మాణం చేయాలని, సత్సంగాల సంఖ్య పెంచాలని, ప్రఖండ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో విశ్వహిందు పరిషత్ జిల్లా కార్యదర్శి గంగాధరి సీత, రాధా కృష్ణ, శీమంతుల పార్వతి, కలకోటి వెంకటేశ్వరరావు, నాగవర్తి, కాసాని బాలాజీ, ముత్తా సుమాకర్, రాఘవశర్మ, వర్దనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దేశీ 2023-24 బ్యాచ్ సభ్యుల క్షేత్ర సందర్శన




దమ్మపేట, జూలై 5 (ప్రభాతవార్త):
దేశీ 2023-24కు చెందిన బ్యాచ్ సభ్యులు శుక్రవారం మండలంలో క్షేత్ర సందర్శన చేయడం జరిగింది. వారి శిక్షణలో భాగంగా మందలపల్లిలో రైతు హరిదేవరపల్లికి చెందిన పామాయిల్-కోకో, కొబ్బరి-కోకో క్షేత్రాలను సందర్శించారు. మొత్తం 40 ఎకరాలు కాగా 20 ఎకరాల్లో పామాయిల్-కోకో, 10 ఎకరాల్లో కొబ్బరి-కోకో, 10 ఎకరాల్లో వరి సాగులు పూర్తిగా సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయం చేస్తున్నారు. సాగు విధానాలు తెలుసుకొని వారి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ క్షేత్ర పర్యటనలో దేశీ సభ్యులు మరియు ఫెసిలేటర్ డేవిడ్, జయపాల్‌రావు, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## సెంట్రల్ లైటింగ్ పనులు త్వరలో ప్రారంభిస్తాం ఎమ్మెల్యే జారె



దమ్మపేట,ఏజెన్సీ,జూలై;5,(ప్రభాతవార్త ;
దమ్మపేట నుండి మందలపల్లి వరకు సెంట్రల్ లైటింగ్ పనులను త్వరలోనే ప్రారంభిస్తామని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు.శుక్రవారం ఉదయం అశ్వారావుపేట వెళుతున్న ఎమ్మెల్యే జారె దమ్మపేటలో కొద్దిసేపు ఆగారు.స్థానికులతో కొద్దిసేపు ముచ్చటించారు. స్థానిక సమస్యలను అడిగితెలుసుకున్నారు.మండల కాంగ్రెస్ నాయకులు



కె.వి.సత్యనారాయణతో కలిసి దమ్మపేట నుండి మందలపల్లి వరకు ఉన్న డివైడర్‌ను పరిశీలించారు.అనంతరం మందలపల్లి లో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు.పారిశుధ్య కార్మికులకు పలు సూచనలు చేశారు.పారిశుధ్య పనులలో జాప్యం చేయవద్దని తెలిపారు.గ్రామంలో ప్రతి వీదిలో బ్లీచింగ్ చల్లాలని పంచాయితీ కార్మికులకు తెలిపారు.అనంతరం వార్త తో మాట్లాడుతూ డివైడర్‌లో ఉన్న మొక్కలను, మట్టినితొలగించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు.తొలగింపు పనులు పూర్తి అయిన వెంటనే సెంట్రల్ లైటింగ్ పనులు ప్రారంభించి పూర్తి చేస్తామన్నారు.ఇప్పుడు డివైడర్ ఉన్న విధంగా కాకుండా డివైడర్ ఎత్తును పెంచుతున్నట్లు తెలిపారు.

## పాఠశాలలను సందర్శించిన కాంప్లెక్స్ హెచ్ఎం



అశ్వారావుపేట టౌన్, జూలై 5 (ప్రభాతవార్త):
అశ్వారావుపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు హరిత శుక్రవారం పలు పాఠశాలలను సందర్శించి ఆకస్మిక తనిఖీలు చేశారు. కాంప్లెక్స్ పరిధిలోని నందమూరినగర్, అల్లూరిసీతారామరాజు నగర్, బిసి కాలనీలో పాఠశాలలను పరిశీలించి విద్యార్థుల ప్రగతి, హాజరు రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల ప్రగతిని మెరుగుపర్చుటకు ఇప్పటినుండే ప్రణాళికను సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ పర్యటనలో ఆమెతో పాటు సిఆర్‌పి ప్రభాకరాచార్యులు ఉన్నారు.

## కృష్ణను పరామర్శించిన నాయకులు



కామేపల్లి, జూలై 5 (ప్రభాతవార్త):
సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు,తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్గి కృష్ణ గుండెకు ఆపరేషన్ కావడంతో శుక్రవారం కామేపల్లి సీపీఎం పార్టీ కార్యాలయంలో ఆయనను సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, బాదవత్ శ్రీనివాస్‌లు పరామర్శించి త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
దుమ్ముగూడెం మండల పరిధిలోని ఎం.కాశీనగరం గ్రామానికి చెందిన చింతం ఎబినైజర్ (45) అనే వ్యక్తి పురుగుమందు సేవించి మృతిచెందాడు. మృతుడు ఎబినైజర్ భార్య సలోమీతో తరుచూ గొడవలు పడుతూ సుమారు 6 నెలలుగా వేరుగా ఉంటున్నారు. అప్పటి నుంచి ఎబినైజర్ భార్య సలోమి తన పుట్టిల్లు సత్యనారాయణపురంలో ఉంటుంది. ఈ నెల 4వ తేదీన సలోమి పొదుపు డబ్బులు వచ్చాయని, అట్టి డబ్బులు తీసుకోవడానికి కాశీనగరం వచ్చింది. ఈ సమయంలో సలోమిని చూసిన ఎబినైజర్ ఆమెతో గొడవ పడి దుర్భాషలాడి కొట్టాడు. దీంతో ఆమె దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌కు వచ్చి భార్య ఎబినైజర్‌పై ఫిర్యాదు చేసింది. తనపై పోలీసు స్టేషన్‌లో సలోమి కేసు పెట్టిందని తెలిసి మృతుడు ఎబినైజర్ మద్యం త్రాగి దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌కు వచ్చి కొంతసేపటి తరువాత మూత్ర విసర్జనకు వెళ్లి వస్తానని పోలీసులకు చెప్పి, బయటకు వచ్చి తనతో పాటు మోటార్ సైకిల్ సీటు కవర్‌లో దాచి ఉంచిన పురుగుల మందును త్రాగాడు. దీంతో పోలీసులు, బంధువులు అతనిని దుమ్ముగూడెం పీహెచ్‌సీకు తరలించి ప్రాథమిక చికిత్సలు నిర్వహించి భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఏరియా ఆసుపత్రి నుంచి మెరుగైన వైద్యం కోసం తరలించి వైద్య చికిత్సలు నిర్వహిస్తుండగా శుక్రవారం ఉదయం మృతిచెందాడు. కేవలం త్రాగిన మైకంలో తన భార్య పోలీసు స్టేషన్‌లో కేసు పెట్టిందని మనస్తాపం చెంది తనతో పాటు తెచ్చుకున్న పురుగుల మందు త్రాగి ఎబినైజర్ మృతిచెందాడని, మృతుని సోదరుడు చింతం జానివెస్లీ ఫిర్యాదుపై దుమ్ముగూడెం ఎస్సై కేశవరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గుండెపోటుతో రైతు మృతి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
దుమ్ముగూడెం మండల పరిధిలోని అంజుపాక గ్రామానికి చెందిన మడకం ఆదినారాయణ (35) అనే రైతు గుండెపోటుతో మృతిచెందాడు. మృతుడు ఆదినారాయణ గురువారం సాయంత్రం పొలం పనులకు వెళ్ళాడు. రాత్రి ఇంటికి రాకపోవడంతో ఉదయాన్నే కుటుంబసభ్యులు చుట్టుపక్కల వెతకసాగారు. పొలంలో ఆదినారాయణ శవం కనిపించాడు. గుండెపోటుతో మృతిచెంది ఉంటాడని గ్రామస్తులు భావిస్తున్నారు.

## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
మండలపరిధిలోని నర్సాపురం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ ఇటీవల పదోన్నతి, బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులను శుక్రవారం జరిగిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బొళ్ళ వెంకటేశ్వర్లు సహచర ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్.ఎం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. ప్రమోషన్‌లు, బదిలీలు పొందిన ఉపాధ్యాయులు భవిష్యత్తులో నిబద్ధతతో పనిచేస్తూ విద్యార్థుల సర్వోతోముఖాభివృద్ధికి పనిచేయాలని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బదిలీలపై వెళ్తున్న రాంప్రసాద్, గాంధీ, శ్రీను,కృష్ణవేణి, సీత, సరస్వతి, పన్నాలాల్, నాగమణిలను శాలువాలతో సన్మానించారు. బదిలీలపై వెళ్తున్న ఉపాధ్యాయులు పాఠశాల కోసం సైన్స్ ల్యాబ్ మెటీరియల్, జాతీయ నాయకుల ఫోటోలు, విద్యార్థులందరికి స్వీట్‌లను అందించారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులకు దూరం....



కామేపల్లి, జూలై 5 (ప్రభాతవార్త):
ఆరోగ్యమే మహాభాగ్యమని డాక్టర్ నెల్లూరి చందన అన్నారు.కామేపల్లి మండలం ముద్దులపల్లి శివారు ఊటవాగు ప్రాంతంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా శిబిరంలో పాల్గొన్న ఆదివాసీ గిరిజనులకు, పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు.అవసరమైన వారికి మందులను కూడా పంపిణీ చేశారు.వర్షాకాలం దృష్ట్యా తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలను వివరించారు.అనంతరం డాక్టర్ చందన మాట్లాడుతూ.... ఆరోగ్య విషయంలో అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.సీజనల్ వ్యాధుల పట్ల తస్మాత్ జాగ్రత్త అన్నారు.ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందన్నారు.జాగ్రత్తలు పాటించి ఆరోగ్యంగా ఉండి ఆనందంగా జీవించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో సుధారాణి, హెల్త్ సూపర్‌వైజర్లు ఎం.రాజు, రమణ, హెల్త్ అసిస్టెంట్ రవిరాజశేఖర్, ఏఎన్ఎం రమణమ్మ, ఆశా కార్యకర్త చీమల పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లి ఆశ్రమ పాఠశాలలో సమస్యలను పరిష్కరించాలి...





కామేపల్లి, జూలై 5 (ప్రభాతవార్త):
ఆశ్రమ పాఠశాలలో ఉన్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం,గిరిజన సంక్షేమ శాఖ అధికారులు తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు బాదావత్ శ్రీనివాస్‌నాయక్ డిమాండ్ చేశారు.కామేపల్లి మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలను శుక్రవారం సందర్శించి సమస్యలపై అధ్యయనం చేశారు.గిరిజన సంఘం సర్వేలో అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయని వారు తెలిపారు.డిప్యూటేషన్‌పై ఉపాధ్యాయులు తప్ప పర్మినెంట్ ఉపాధ్యాయులు లేక గిరిజన విద్యార్థులకు విద్యా సక్రమంగా అందటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.వెంటనే పర్మినెంట్ టీచర్ పోస్టులను నియమించాలని, సరిపడ తరగతి గదులు లేక విద్యార్థులు 230మంది తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే రాష్ట్రప్రభుత్వం అదనపు తరగతి గదులు,మరుగుదొడ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు.ఇంగ్లీష్ విద్య అభివృద్ధికి కంప్యూటర్లను ఇచ్చారు.... గాని టీచింగ్ నేర్పే ఉపాధ్యాయుని నియమించకపోవడం వల్ల కంప్యూటర్లు నిరుపయోగంగా ఉన్నాయని వెంటనే ప్రభుత్వం అన్ని ఆశ్రమ పాఠశాలల్లో కంప్యూటర్ విద్య అందించడానికి కోచింగ్ ఇవ్వటానికి టీచర్లను నియమించాలని డిమాండ్ చేశారు.జీసీసీ నుండి సరఫరా చేస్తున్న సరుకులను పరిశీలిస్తే చాలా నాసిరకంగా ఉన్నాయని నాసిరకం కల్తీ సరుకులు సరఫరా చేస్తున్న జీసీసీ అధికారులపై చర్యలు తీసుకోవాలని, ఇట్టి విషయంపై తహశీల్దార్‌కు ఫోన్ చేయగా స్పందించిన తహశీల్దార్ సిహెచ్ సుధాకర్ ఆశ్రమ పాఠశాలకు రావడంతో గిరిజన సంఘం నేతలు పలు సమస్యలను వివరించారు.ఇల్లందు జీసీసీ మేనేజర్‌కు ఫోన్ చేసి వెంటనే సరఫరా చేస్తున్న కల్తీ సరుకులను వెనక్కి తీసుకోవాలని ఆదేశించారు.పిల్లలకు పౌష్టికాహారం అందించాలని వార్డెన్ వసంతకు సూచించారు.ఏటీడబ్ల్యువో జయరుద్దీన్ గిరిజన నాయకులతో ఫోన్‌లో మాట్లాడుతూ.... భవిష్యత్తులో ఇలాంటి పునరావృతం కాకుండా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.గిరిజన ఆశ్రమ పాఠశాలల సమస్యల పరిష్కారానికి ఈ నెల 11న హైదరాబాదులో గిరిజన కమిషనర్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్నామని సంఘ నాయకులు ప్రకటించారు.ఈ సర్వేలో మండల నాయకులు భూక్యా ఉపేందర్, తేజావత్ కృష్ణ, భూక్యా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## రైతు భూమిని పరిశీలించిన మండల అధికారులు



కారేపలి, జూలై 5, (ప్రభాతవార్త :
భూమి వివాదమై పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన పచ్చిపాల భద్రయ్యకు సంబంధించిన భూమిని మండల అధికారులు శుక్రవారం పరిశీలించారు. సింగరేణి మండల ఉసిరికాయలపల్లి గ్రామానికి చెందిన రైతు పచ్చిపాల భద్రయ్య గురువారం పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన విధితమే. ఈ సంఘటన జరిగిన ప్రదేశం విచారణకై వచ్చిన మండల అధికారులు ఎమ్మార్వో ఎస్ సంపత్‌కుమార్, ఎస్సై ఎన్ రాజారాం పరిశీలించారు. భూమి వివరాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఆ సమయంలో చేను వద్ద గల పలువురు గ్రామస్తులు, రైతులు ఆ భూమికి సంబంధించిన సమాచారాన్ని అధికారులకు వివరిస్తూ బాధితుడు భద్రయ్య పొద్దగల భూమికి సంబంధించి పట్టా కాగితాలను అధికారులకు చూపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎస్సై తో మాట్లాడుతూ.... ఈ భూవివాదంపై విచారణ జరిపిన అనంతరం జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జార్జ్, పలువురు రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత రైతుకు తక్షణమే న్యాయం చేయాలి...



కారేపల్లి, జూలై 5 (ప్రభాతవార్త :
ఉసిరికాయలపల్లి గ్రామానికి చెందిన రైతు పచ్చిపాల భద్రయ్య తన భూమి వద్ద జరిగిన సంఘటనలో తీవ్ర మనస్తాపానికి గురైన క్రమంలో గురువారం చెను వద్ద పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడగా ప్రస్తుతం ఖమ్మం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. యాదవ సంఘం నాయకులు చిలకల వెంకట నర్సయ్య, మేకల మల్లిబాబు, చిత్తారి సింహాద్రి యాదవ్‌లు శుక్రవారం ఖమ్మంలో వైద్య చికిత్స పొందుతున్న భద్రయ్యను పరామర్శించి రైతు భార్య భాగమ్మను ఓదార్చారు. వైద్యులతో రైతు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. భద్రయ్యకు సంబంధించిన వ్యవసాయ భూమి 1.20 భూమిని అక్రమంగా మాజీ ఆర్డీఏ కమిషనర్ శంకర్‌నాయక్ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో తనకున్న పదవిని అడ్డుపెట్టుకొని అధికారులను తప్పుదారి పట్టించి తప్పుడు సర్వే నెంబర్‌లు క్రియేట్ చేసి తప్పుడు పాస్ బుక్స్‌తో కబ్జా చేసి, స్వాధీనపర్చుకున్నాడనీ, వారసత్వంగా వస్తున్న పచ్చిపాల భద్రయ్య భూమి పోయిందని తీవ్ర మనస్తాపంతో పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేసుకున్నాడని ఆవేదన వెలిబుచ్చారు. రైతు భూమిని కబ్జా చేసిన మాజీ ఆర్డీఏ కమిషనర్ శంకర్‌నాయక్‌పై క్రిమినల్ కేసులు పెట్టి తగిన చర్య తీసుకోవాలని యాదవ సంఘం నుండి డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, దేగల ఉపేందర్, ఎం మల్లేష్, ఉసిరికాయలపల్లి మాజీ సర్పంచ్ బానోత్ బన్సీలాల్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటండి ... పర్యావరణాన్ని పరిరక్షించండి

### తామర చెరువు వద్ద మొక్కలునాటిని మున్సిపల్ అధికారులు

*సత్తుపల్లి, జూలై 05, ప్రభాతవార్త:*

వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని తామర చెరువు వద్ద మున్సిపల్ కమిషనర్ రవి బాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డా. మట్టా దయానంద్ శుక్రవారం వివిధ రకాల పండ్ల మొక్కలు నాటారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ మొక్కలు ప్రతి ఒక్కరు బాధ్యతగా 10 మొక్కలు తగ్గకుండా పెంచి అవి వృక్షాలుగా తయారయ్యేంత వరకు సంరక్షణ చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.



అదే విధంగా గ్రామాల్లో, పట్టణాల్లో నూతనంగా గృహాలు నిర్మించుకునే ఇంటి యజమానులు సైతం కనీసం నాలుగు మొక్కలు తగ్గకుండా నాటేలా బాధ్యతతీసుకోవాలని, నాటిన మొక్కలు చనిపోతే వాటి స్థానంలో మరో కొత్త మొక్కలు వేసి పెంచాలని సూచించారు . రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ వన మహోత్సవ కార్యక్రమాన్ని మాటలకే పరిమితం కాకుండా ప్రతి మొక్కను వృక్షంగా మార్చేలా అందరూ బాధ్యతగా చర్యలు తీసుకోవాలని అధికారులను, అన్ని వర్గాల ప్రజలను డా. మట్టా దయానంద్ కోరారు. తామర చెరువు కట్ట మీద మున్సిపాలిటీ, అటవీశాఖ వారు అందించిన చింత, నేరేడు, ఉసిరి, వేప, జామ, తదితర రకాల పండ్ల చెట్లను అందించగా నాటడం జరిగింది. మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి , కౌన్సిలర్లు కంటె నాగలక్ష్మీ, దూదిపాల రాంబాబు, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నర్సింహారావు, కమల్‌పాషా, పింగళి శామ్యూల్,నాగలక్ష్మి ప్రసాద్, మాధురి ప్రసాద్, ఆనంద్, అక్కిరెడ్డి, రవీంధర్‌రెడ్డి, మురళీరెడ్డి, జీవన్, శేఖర్, కుమారి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బి.వి రామారావు, తదితర తదితర ప్రెస్ క్లబ్ బాధ్యులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో "వన మహోత్సవం"

### మొక్కలు నాటిన డా. మట్టా, అధికారులు

*సత్తుపల్లి, జూలై 05, ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వన మహోత్సవ కార్యక్రమం

టియుడబ్ల్యూజే (ఐజెయు) అనుబంధ సత్తుపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని తామర చెరువు పరిసరాల్లో

శుక్రవారం పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. ఈ మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్‌కుమార్, టియుడబ్ల్యూజే (ఐజెయు) రాష్ట్ర నాయకులు, ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు షేక్. ఖాదర్‌బాబా, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బివి. రామారావు, మున్సిపల్ కమిషనర్ రవి బాబు తదితరులు హాజరై మొక్కలు నాటారు. నాటిన ప్రతి మొక్కను కూడా వృక్షమయ్యే వరకు సంరక్షణ చర్యలు చేపడతామని దానికి ప్రతి ఒక్కరు సహకరించి మొక్కలు పెంచాలని కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ కోరారు. సత్తుపల్లి




పట్టణంలో సింగరేణి ప్రభావం మూలంగా వాతావరణ కాలుష్యం నివారించే చర్యల్లో భాగంగా ప్రతి ఒక్కరు ఈ మొక్కలు పెంచడం మూలంగా పర్యావరణాన్ని పరిక్షించినవారిమవుతామని ఈ సందర్భంగా డా. దయానంద్ కోరారు. సత్తుపల్లి మున్సిపాలిటీ, అటవీశాఖ ఆధ్వర్యంలో ఈ వనమహోత్సవ కార్యక్రమానికి చెరువు కట్ట మీద ఉసిరి, చింత, వేప, నేరేడు తదితర అటవీ మొక్కలను వారు సమకూర్చడం వల్ల మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, కౌన్సిలర్లు కంటె నాగలక్ష్మీ, దూదిపాల రాంబాబు, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నర్సింహారావు, పింగళి శామ్యూల్,కమల్‌పాషా, మాధురి ప్రసాద్, దొడ్డా శ్రీనివాసరావు, నాగళ్ల ప్రసాద్‌తో పాటు ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు బత్ర శ్రీనివాసరాసరావు, ఎలక్ట్రానిక్ మీడియా అ ధ్యక్షులు జెమినీ సతీష్, కోశాధికారి కందుల గురవయ్య, ప్రెస్ క్లబ్ బాధ్యులు ఎస్‌కె. మున్నీర్, నిమ్మగడ్డ శ్రీకాంత్, రాంప్రసాద్, జంగం కిరణ్ కుమార్, పూరేటి శ్రీను, ఐ. శ్రీను, తోట అశోక్ రాజా తదితర ప్రెస్ క్లబ్ బాధ్యులు హాజరైన వారిలో ఉన్నారు.

# తప్పుల నమోదుతో గృహజ్యోతి స్కీమ్

### - లబోదిబో మంటున్న కల్లూరు మండల ప్రజలు

*కల్లూరు, జులై 05, ప్రభాతవార్త*

ఆన్‌లైన్ చేసేటప్పుడు జరిగిన్న కొన్ని పొరపాట్ల వలన జీరో బిల్ పొందటానికి అర్హులైన కూడా వారికి కరెంటు బిల్లు వస్తోంది. ఆన్‌లైన్ చేసేటప్పుడు జరిగిన కొన్ని పొరపాట్లు సరిచేయడానికి ఎడిట్ ఆప్షన్ లేకపోవడంతో గృహజ్యోతి స్కీమ్ అందక కొందరు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా అన్ని అర్హతలు ఉండి స్వంత ఇళ్ళు ఉన్న వారికి కూడా గృహ జ్యోతి పథకంలో భాగంగా సున్నా బిల్లు రావడం లేదు. ఎందు వలన అని ఆరా తీయగా ప్రజాపాలన అప్లికేషన్‌లో విద్యుత్ కనెక్షన్ నెంబర్ ఆప్షన్‌లో కొంత మంది మీటర్ సర్వీస్ నెంబర్‌ను కొంత మంది యుఎస్‌సి నెంబర్ ఇచ్చి కరెంటు బిల్లు జిరాక్స కాపీను కూడా జతచేయగా డేటా ఎంట్రీ సిబ్బంది యుఎస్‌సి నెంబర్ ఎంట్రీ చేసిన వారికి జీరో బిల్లు వస్తుంది. ఎస్సీ నెంబర్ వేసిన వారికి అన్ని మ్యాచ్



అయినట్లుగా చూపించినా కూడా జీరో రావడం లేదు. ఎడిల్ ఆప్షన్ మాకు లేదు. రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎడిట్ ఆప్షన్ వస్తేనే సవరించడానికి వీలుంటుందని చెబుతున్నారు. ఇంకా కొంత మంది కారణాలు చూస్తే అద్దె ఇళ్లలో ఉండే వారు ఒక ఇంటి నుంచి మరో ఇంటికి మారినప్పుడు ఈ స్కీంను పొందడం సమస్యగా మారింది. ప్రజాపాలన దరఖాస్తులో ఏ మీటర్ నెంబర్ అయితే రాశారో, అదే నెంబర్‌కు జీరో బిల్లు వస్తుందని, మీటర్ నంబర్‌ను మార్చుకునే ఆప్షన్ లేదని అధికారులు చెబుతున్నారు. దీంతో అద్దె ఇల్లు మారిన లబ్దిదారులకు స్కీమ్ అందడం లేదు. పాత ఇంటి మీటరునే గృహజ్యోతి వర్తిస్తుండటంతో ఇంటి ఓనర్ లబ్ది పొందుతున్నారు. ఇక ప్రజాపాలన దరఖాస్తు చేసే సమయంలో జరిగిన పొరపాట్ల వలన మరి కొంత మంది పథకానికి దూరమయ్యారు. దీంతో ఎడిట్ ఆప్షన్ ఇస్తేనే సమస్యకు పరిష్కారం అవుతుందని, ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలని బాధితులు కోరుతున్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## కిష్టారం పంచాయతీకి రూ. 41.70 లు చెక్ ఇచ్చిన సింగరేణి



*సత్తుపల్లి, జూలై 05, ప్రభాతవార్త:*

సత్తుపల్లి మండలంలోని జలగం వెంగళరావు ఓపెన్‌కాస్టు, కిష్టారం ఓపెన్ కాస్టు గనుల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల క్వార్టర్స్ నిర్మాణానికి కిష్టారం గ్రామ పంచాయతీకి అనుమతుల నిమిత్తం సింగరేణి సంస్థ రూ. 41.70 లక్షలవిలువైన చెక్కును కిష్టారం పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఎంపిడివో సీహెచ్. నాగేశ్వరరావుకు కిష్టారం ప్రాజెక్టు అధికారి వేదాద్రి నర్సింహారావు శుక్రవారం అందజేయడం జరిగింది. కిష్టారం గ్రామ పరిసరాల్లో దాదాపు 50 ఎకరాల విస్తీర్ణంలో సింగరేణి జనరల్ మేనేజర్ నివాసగృహంతో పాటు జేవీఆర్, కిష్టారం ప్రాజెక్టు అధికారుల నివాస గృహాలతో పాటు పలువురు ఉద్యోగుల 81 క్వాటర్సులను రూ. 31 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్నారు. ఇట్టి క్వార్టర్సుల నిర్మాణాలకు గ్రామ పంచాయతీ వారి అనుమతుల కోసం సింగరేణి సంస్థ దరఖాస్తు చేసుకోగా పంచాయతీ యాక్టు నిబంధనల ప్రకారంగా అట్టి ఇళ్ల నిర్మాణాలకు రుసుము రూపేనా రూ. 41.70 లక్షలు చెల్లించాల్సిందిగా పంచాయతీ వారు కోరారు. వారి కోరిక మేరకు కొత్తగూడెం సింగరేణి జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు ఆదేశాల మేరకు స్థానిక ప్రాజెక్టు అధికారి వేదాద్రి నర్సింహారావు పైన తెలిపిన నిధుల చెక్కును ఎంపిడివో నాగేశ్వరరావుకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగరేణి సివిల్ డిప్యూటీ ఎస్ఈ రవి కుమార్, ఎంపివో టి. కృష్ణ, పంచాయతీ కార్యదర్శి రవి తదితరులున్నారు.

## నేడు ఎంపిపి సర్వసభ్య సమావేశం

*కల్లూరు, జులై 05, ప్రభాతవార్త*



కల్లూరు ఎంపిడిఓ కార్యాలయంలో శనివారం మధ్యాహ్నం గం. 2.00ల నుండి ఎంపిపి రఘు అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ చంద్రశేఖర్ తెలిపారు. పలు శాఖల అధికారులు తగు సమాచారంతో హాజరు కావాలని, ప్రజాప్రతినిధులు సమయపాలన పాటిస్తూ తప్పనిసరిగా ఎ

## వోల్వా ఆపరేటర్లకు ఉచిత శిక్షణ: జీఎం

*సత్తుపల్లి, జూలై 05, ప్రభాతవార్త:*

సింగరేణి ప్రభావిత ప్రాంతాల్లోని నిరుద్యోగులైన యువకులకు ఉచితంగా వోల్వా ఆపరేటర్లకు శిక్షణ ఇవ్వనున్నట్లు కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజు తెలిపారు. పదవతరగతి పాసై, హెవిగూడ్స్ వెహికిల్ లైసెన్స్ కలిగి మూడేళ్ల అనుభవం ఉన్న సత్తుపల్లి పరిసర ప్రాంతాల్లోని నిరుద్యోగ యువకులకు ఉచితంగా వోల్వా ఆపరేటర్ల శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ శిక్షణకు 18 నుండి 35 సంవత్సరాలు వయస్సు వున్న వారు అర్హులని, ఎస్టీ, ఎస్సీ అభ్యర్థులకు వయో పరిమితి సడలింపులో ప్రభుత్వ నిబంధనలు వర్తిస్తాయని ఆయన అన్నారు. అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరించి వారికి వైద్య పరీక్షలు నిర్వహించి శిక్షణ ఇవ్వనున్నామని, ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 10వ తేదీలోగా సత్తుపల్లి ఎంవిటిసి కార్యాలయంలో స్వయంగా దరఖాస్తులు అందజేయాలని జిఎం కోరారు. సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియాల ప్రభావిత ప్రాంతాల, పరిసర ప్రాంతాల నిరుద్యోగులు ఈ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జీఎం కోరారు. ప్రకటన తెలియజేసిన వారిలో కిష్టారం ప్రాజెక్టు అధికారి యాదాద్రి నర్సింహారావు ఉన్నారు.

# అస్తవ్యస్తంగా మారిన ఎస్సీ,బిసి కాలనీ మట్టి రోడ్లు

## -నడవాలంటే నరకప్రాయం..భయం గుప్పిట్లో కాలనీ వాసులు

*నేలకొండపల్లి, జూలై 5 ప్రభాతవార్త:*





నేలకొండపల్లి లోని ఎస్సీ,బిసి కాలనీలోని మట్టి రోడ్లు అస్తవ్యస్తంగా మారాయి. వర్షం వస్తే మట్టి రోడ్లు నీటి గుంతలుగా మరి కాలనీవాసులు నడవటానికి కూడా వీలులేని ఇబ్బంది పరిస్థితి నెలకొంది. బరదతో మట్టిరోడ్లు చిత్తడి,చిత్తడిగా మారి నరకప్రాయంగా, ఇబ్బందికరంగా మారాయని వారు వాపోతున్నారు. రాజకీయ నాయకులు హమీలు ఇస్తున్నారే తప్ప కాలనీలోని మట్టి రోడ్లును పట్టించుకోవడం లేదని వారు ఆరోపిస్తున్నారు. ఇక స్థానిక గ్రామ పంచాయతీ వారికి తమ కాలనీలో మట్టి రోడ్లు ఉన్నవనే విషయమే పూర్తిగా మర్చిపోయారని వారు ఆవేదన చెందుతున్నారు. స్ట్రీట్ లైట్లు లేక

రాత్రి వేళ్ళలో మట్టి రోడ్లల్లో వెళ్ళాలంటేనే పాములు, తేళ్ళవంటి విషపు జీవుల సంచారంతో భయం, భయంగా ఇళ్ళకు వెళ్ళి రావలసి వస్తోందని, భయం గుప్పిట్లో తాము కాలం వెళ్ళదీస్తున్నామని కాలనీ వాసులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుత వర్షాకాలం దృష్ట్యా విషజ్వరాలు, అంటువ్యాధులు ప్రభలే అవకాశం ఎక్కువగా ఉన్నందున మట్టి రోడ్ల పైన నీరు నిల్వ ఉన్న గుంతలను గట్టిమరం పోసి పూడ్చి వేయాలని వారు చెప్పారు. ఇప్పటికైనా సంభందిత ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ఎస్సీ,బిసి కాలనీలో వీధి లైట్లను ఏర్పాటు చేసి,

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోండి

## ముస్సిపల్ సమావేశంలో చైర్మన్ మహేష్

*సత్తుపల్లి, జూలై 05, ప్రభాతవార్త:*





ప్రస్తుత వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ముస్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ సూచించారు. సత్తుపల్లి ముస్సిపల్ కార్యాలయంలో శుక్రవారం చైర్మన్ కూసంపూడి మహేష్ అధ్యక్షతన సాధారణ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముస్సిపల్ చైర్మన్ మహేష్ మాట్లాడుతూ పట్టణంలో ఉన్న 23 వార్డులలో స్పెషల్ శానిటేషన్ పనులు చేపట్టడం, పారిశుధ్య కార్యక్రమాలు, నీటి సరఫరా, ఎలక్ట్రికల్ విభాగాల యందు వివిధ రకాల సమస్యలపై అధికారులతో చైర్మన్ చర్చించడం జరిగింది. ప్రధానంగా పట్టణంలో వీధి కుక్కల బెడద ఉన్న దృష్ట్యా వాటిని నిర్మూలించే చర్యలపై అధికారులకు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో ముస్సిపల్ కమిషనర్ మందా రవి బాబు, వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, వార్డు కౌన్సిలర్లు సూరిబాబు, దేవరపల్లి ప్రవీణ్, మేలక భవాని, షేక్ చాంద్‌పాషా, కంటె నాగలక్ష్మి, అద్దంకి అనీల్, నాగులమీర, రఘు, మందపాటి పద్మ జ్యోతి, అమరవపు విజయ నిర్మల, కో ఆప్షన్ సభ్యులు చింతల రమాదేవి తదితరులతో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



*తల్లాడ, జులై 05, ప్రభాతవార్త*

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం తల్లాడ మండల పరిషత్ కార్యాలయం నందు మండల స్థాయి అధికారులతో గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయితీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వర్షాకాలంను దృష్టిలో ఉంచుకుని మట్టి గోడలతో నిర్మించిన కూలిపోవడానికి సిద్దంగా ఉన్న ఇళ్ళను గుర్తించాలని, వర్షాలకు మురుగు నీరు, కరెంటు సమస్యలు తలెత్తకుండా, దోమకాటుకు ప్రజలు గురికాకుండా ఉండాలని, ఇతర గ్రామాల్లో ఏమైనా సమస్యలు తలెత్తితే టోల్ ఫ్రీ నెంబర్ గ్రామ పంచాయితీ సెక్రటరీకి కాల్ చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ యం. చంద్రమౌళి, ప్రభుత్వ వైద్యులు రత్న మనోహర్, ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి, ప్రత్యేక అధికారులు, అగ్రికల్చర్ ఏఓ తాజుద్దీన్, విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్, ఎన్ఎస్‌పి అధికారులు, ఏపిఓ కోటయ్య, ఐకెపి అధికారులు, ఆర్అండ్‌బి ఏఈలు, ట్రాన్స్‌కో ఏఈలు రాజేష్, అశోక్,పంచాయితీ సెక్రటరీలు పాల్గొన్నారు.

## బీజేవైఎం నేత జర్పుల కృష్ణ ముందస్తు అరెస్టు

*కామేపల్లి, జూలై 5 ప్రభాతవార్త :*

కామేపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన బీజేవైఎం నేత జర్పుల కృష్ణ ను పోలీసులు శుక్రవారం ముందస్తుగా అరెస్టు చేశారు. నిరుద్యోగ భృతి రూ.3వేలు అందించాలని, నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ టీజీపీఎస్‌పి ముట్టడి కార్యక్రమానికి బయలు దేరే క్రమంలో పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం వ్యక్తిగత పూచికత్తుపై విడుదల చేశారు.రాష్ట్ర ప్రభుత్వం యువ తకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించాలని జర్పుల కృష్ణనాయక్ డిమాండ్ చేశారు.కాగా ముందస్తు అరెస్టు అమానుషమని బిజెపి రాష్ట్ర,జిల్లా,మండల నేతలుభూక్యా శ్రీను నాయక్,జర్పుల రామారావు,భాగం రంగారావు, పోలూరి రామచంద్రయ్య, కొమ్మినేని భద్రయ్య అన్నారు.

## రైతులు పచ్చిరొట్ట ఎరువులను సాగు చేసుకోవాలి



*తల్లాడ, జులై 05, ప్రభాతవార్త*

మండల పరిధిలోని కొత్త వెంకటగిరి గ్రామంలో ఏఈఓ షేక్ నాగుల్ మీరా పచ్చిరొట్ల పైరులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో అధిక మోతాదుల్లో రసాయన ఎరువులు వాడటం వలన నేల భూభౌతిక స్థితి రోజు రోజుకూ క్రమంగా క్షీణించిపోతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు పలు సూచనలు, సలహాలు చేశారు.పచ్చి రొట్ట ఎరువులను చేసుకోవడం ద్వారా పంట అధిక దిగుబడులు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పాకలపాటి వీరభద్రరావు, దిరిశాల సత్యనారాయణ, రామకృష్ణచారి, వీరభద్రరావు, నరసింహారావు తదితర రైతులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి వార్షికోత్సవంలో పాల్గొన్న దయానంద్

*తల్లాడ, జులై 05, ప్రభాతవార్త*



మండల పరిధిలోని కేశవాపురం గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి 6వ వార్షికోత్సవం సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మహిళలు కోలాట డప్పులతో స్వాగతం పలకగా, పూజలు నిర్వహించారు. అనంతరం దయానంద్‌ను, ఎస్సై కొండలరావులను ఘనంగా సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దిరిశాల నరసింహారావు, రాయల రాము, మన్నేపల్లి రామారావు, సరికొండ శ్రీను, తుమ్మలపల్లి రమేష్, గణేశుల రవి తదితరులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## కామేపల్లి పీహెచ్‌సీలో సాధారణ ప్రసవం

*కామేపల్లి, జూలై 5 ప్రభాతవార్త:*



కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ మహిళకు సాధారణ ప్రసవం జరిగిందని డాక్టర్ నెల్లూరి చందన శుక్రవారం తెలిపారు.

మండల పరిధిలోని జాస్తిపల్లికి చెందిన గర్భిణీ మహిళ కుంజా శిరీష కాన్పు నిమిత్తం వైద్యశాలకు రాగా తెల్లవారుజామున సాధారణ ప్రసవం చేశారు.తల్లి, మగబిడ్డ ఆరోగ్యంగా ఉన్నారని తెలిపారు.వారికి అవసరమైన వైద్య సేవలు, కిట్టును అందజేశారు.ఈ కార్యక్రమంలో స్టాఫ్‌నర్స్ పుష్పలత, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్త పాల్గొన్నారు.

## పంచాయితీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి



*కామేపల్లి, జూలై 5 ప్రభాతవార్త :*

కామేపల్లి మండల పరిధిలోని గ్రామ పంచాయితీలలో పనిచేస్తున్న కార్మికులకు గత 7నెలల నుండి జీతాలు చెల్లించకపోవడంతో కార్మికులు నానా అవస్థలు పడుతున్నారు.ఈ విషయంను ప్రభుత్వం,సంబంధిత అధికారులు పరిశీలించి తక్షణమే పెండింగ్ వేతనాలు చెల్లించి కార్మికులను ఆదుకోవాలని పంచాయితీ వర్కర్లు జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్మిక సంఘం నాయకులు శీలపాక శేషయ్య, నరాటి నాగేశ్వరావు, మేకల రామారావు, బద్య, కుమార్, మల్లెంపాటి వెంకటేశ్వర్లు, హతిరాం ,పి.వెంకటేష్, మంగీలాల్,జర్పుల హేమ్లా నాయక్,పెరుగు శ్రీను,కన్నెబోయిన హనుమంతరావు,నవీన్,భక్తియా,వర్ల ఇసాక్,వీరు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై ప్రత్యేక సమావేశం



*పెనుబల్లి, జులై 05, ప్రభాతవార్త*

ఎంపిడిఓ అధ్యక్షతన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సీహెచ్. కిరణ్ కుమార్ ప్రస్తుత వర్షాకాలం వచ్చే వ్యాధులను నివారించుటకు తీసుకోవాల్సిన చర్యలను ప్రణాళికలు తెలిపారు. అందరు అన్ని శాఖలు సమిష్టిగా పనిచేసినప్పుడు ముఖ్యంగా ప్రాణాంతక వ్యాధి అయిన డెంగ్యూ ప్రబలకుండా నివారించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్ డెంగ్యూ ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి ఒక్కరు తమ వంతు బాథ్యతగా డెంగ్యూ నివారణ చర్యలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అన్నపూర్ణ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ కుమార్, ఎంపిఓ కిషోర్, ఏపిఓ నాగ పుల్లారావు, హెల్త్ సూపర్‌వైజర్లు ప్రకాష్‌రావు, నాగేశ్వరరావు, పొట్టెమ్మ, నిర్మలకుమారి, ఎంఎల్‌హెచ్‌పి అలేఖ్య, కవిత, అశోక్, తిరుపతమ్మ, పుల్లమ్మ, ఆరోగ్య కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు, పంచాయితీ సెక్రటరీలు పాల్గొన్నారు.

# గుండాల ఏజెన్సీపై ప్రత్యేక దృష్టి







**-అభివృద్ధి పథంలో గుండాలను అగ్రగామిగా నిలుపుతాం**

**-అభివృద్ధిలో ఏజెన్సీ ప్రాంతాలను జిల్లాకు ఆదర్శంగా చేస్తాం**

**-సంపూర్ణతా అభియాన్ లక్ష్యాలను సమిష్టిగా సాధిద్దాం: కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**గుండాల, ప్రభాతవార్త:**

గుండాల ఏజెన్సీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్థానని ఆస్పిరేషనల్ బ్లాక్‌లో ఎంపికైన గుండాల అభివృద్ధితో జిల్లాకు మార్గదర్శకంగా నిలిచేవిధంగా ప్రయత్నిస్తానని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ స్పష్టం చేశారు. శుక్రవారం గుండాల ప్రభుత్వాసు పత్రిలో నీతి ఆయోగ్ ఆస్పిరేషనల్ జిల్లా, ఆస్పిరేషన్ మండలం ఆకాంక్షిత బ్లాగ్ సంపూర్ణతా అభియాన్ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంపూర్ణతా అభియాన్ కార్యక్రమం జులై 4వ తేదీ నుంచి 30వరకు కొనసాగుతుందన్నారు. గర్భిణీ స్త్రీలు మొదటి త్రైమాసికంలో యాంటినేటిల్ కిట్(ఎఎన్‌సీ)లో నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గర్భిణీలు ఏ మాత్రం అలసత్వం వహించకుండా ప్రతి నెల స్కానింగ్, టీకాలు, బిడ్డకు జన్మనిచ్చిన తర్వాత వెయించే టీకాలను తప్పని సరిగా వేయించాలని అన్నారు. దూరప్రాంతాల నుంచి వచ్చే గర్భిణీల పట్ల ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తల్లి, బిడ్డ క్షేమమే లక్ష్యంగా విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. 30 సంవత్సరాలు నిండిన వారికి మధుమేహం, రక్షపరీక్షలను చేయించాలని, అంగన్‌వాడీల ద్వారా పోషకాహారంను అందించాలని పేర్కొన్నారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో మౌళిక వసతుల కల్పనలో బాగంగా మూత్రశాలలు, తాగునీటి సౌకర్యంను కల్పిస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలన్నింటిలో ఈ సౌకర్యాల కల్పనకు ముందగా గుండాల మండలం నుంచే ప్రారంభిస్తామన్నారు. శక్తిసంఘాలకు రీవాల్వింగ్ ఫండ్‌ను ఇవ్వడంతోపాటుగా వీటిపై సంపూర్ణతా 100శాతం సాధించేలా కృషి చేయాలని అన్నారు. గ్రామాలలో ప్రజలు సమస్యలతో ఇబ్బందులు పడకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని సమస్యలపై వెంటనే స్పంచించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. మండలంలో రైతులు ప్రత్యామ్నాయ పంటలను సాగుచేసేందుకు ప్రోత్సహించాలని, నీటి వృథా కాకుండా సాగుకు ఉపయోగ పడేలా కృషి చేయాలని సూచించారు. సాగునీరు, తాగునీరు, విద్య, వైద్యం, రహదారులు తదితర పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామ సభలను నిర్వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ ముక్తి సత్యం పలు సమస్యలను కలెక్టర్‌కు విన్నవించగా స్పందించిన కలెక్టర్ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాచన పల్లి క్రీడా పాఠశాలను సందర్శించిన కలెక్టర్ విద్యార్థులో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు పాఠ్యపస్తకంలోని పాఠాలను నిత్య జీవితంలో జరుగుతున్న అంశాలతో పోలుస్తూ విద్యాభోధన చేస్తే విద్యార్థులకు సులభతరంగా అర్థమవుతుందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలకు సంబందించిన ప్రశంసా పత్రాలను, జ్ఞాపికలను కలెక్టర్ విద్యార్థులకు స్వయంగా అందించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. విద్యార్థులో సంపూర్ణతా అభియాన్ ప్రతిజ్ఞను సైతం చేయించారు. ఆసుపత్రి ఆవరణలో వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గర్భిణీల శ్రీమంతం వేడుకల్లో సైతం కలెకర్టర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ పీడీ విద్యాచందన, డీఎంఅండ్‌ఎచ్‌వో భాస్కర్‌నాయక్, డీఈవో వెంకటేశ్వరచారి, జెడ్పీటీసీ రామక్క, తహసిల్దార్ ఇమ్మానుయేల్, ఎంపీడీవో సత్యనారాయణ, సిఐ రవిందర్, ఎస్సై రాజశేఖర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గ్రీన్‌ఫీల్డ్ నేషనల్ హైవే నిర్మాణానికి మోకాలడ్డు

**అలైన్‌మెంట్ రద్దుచేయాలంటున్న నిర్వసితులు**

**స్టే విధించిన తెలంగాణ హైకోర్టు**

**భూములు స్వాదీనం చేసుకోవద్దని ఉత్తర్వులు**

**వి.వెంకటాయపాలెం రైతుల్లో ఆనందోత్సవాలు**




**రఘునాథపాలెం, జులై 5, ప్రభాతవార్త:**

రైతుల భూములను కొల్లగొడుతూ పచ్చనిపొలాల్లో హైవే నిర్మాణానికి పూనుకోవడంతో స్థానిక ప్రజలు ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని భావిస్తూ నేషనల్ హైవే నిబంధనలకు వ్యతిరేకంగా అలైన్‌మెంట్ చేయడాన్ని నిరసిస్తూ కొన్ని నెలలుగా భూనిర్వసితులు ఆందోళన బాట పట్టారు. అయినా కూడా అధికారులు రూటు మార్గంలో సూచికల బోర్డులు రైతుల భూముల్లో ఏర్పాటు చేసిన నాటి నుంచి ధర్నాలు రాస్తారోకోలు చివరకు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు నిర్మాణానికి మోకాలడ్డుతుంది. వి.వెంకటాయపాలెం నుంచి నాగపూర్ అమరావతి ఎక్స్‌ప్రెస్ హైవే నేషనల్ ఎన్‌హెచ్ 163 నిర్మాణంపై 29మంది రైతులు డబ్ల్యూపి నెంబర్ 14632 పురస్కరించుకొని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. హైకోర్టు తరపున వాదనలు వినిపించిన న్యాయమూర్తి అమరావతి హైవేపై హైకోర్టు స్టేవిధించాలని విన్నవించారు. ఈ మేరకు తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు తమ భూములను స్వాదీనం చేసుకోవద్దని న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసినట్లు బాధిత రైతులు ప్రభాతవార్తకు తెలిపారు. ఈ నేషనల్ హైవే నిర్వహణ వల్ల రైతుల భూములు కోల్పోవడంతో పాటు కుటుంబలోని ప్రజలపై ఆనారోగ్య సమస్యల ప్రభావం సోకుతుందని భావిస్తూ ఎన్‌హెచ్



నిబంధనలు పరిగణలోకి తీసుకున్న హైకోర్టు నాగపూర్ నుండి అమరావతి గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే నిర్మాణంలో గత కొంతకాలంగా జరుగుతున్న ఆందోళనకు తెరప డింది. మొత్తం మీద నేషనల్ హైవే తలపెట్ట నున్న పనులకు బ్రేక్ పడడంతో వి.వెంకటా యపాలెంలో రైతులు ఆనందోత్స వాలు వ్యక్తపర్చారు.



## మంత్రి తుమ్మలను కలిసిన మున్సిపల్ కమిషనర్

**కార్పొరేషన్, జులై 5, ప్రభాతవార్త:**

ఖమ్మం నూతన మున్సి పల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య(ఐఏఎస్) శుక్రవారం వ్యవసాయ చేనేత, జౌలిశాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావును సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

## ఓటమికి విజయానికి నాంది కావాలి

**జిల్లా కేంద్ర గ్రంధాలయాన్ని ఆకిస్మిక తనిఖీ చేసిన కలెక్టర్**

**ఖమ్మం, జులై 5, ప్రభాతవార్త:**



ఓటమి విజయానికి నాంది కావాలని, ఓటమికి నిరుత్సాహపడోద్దని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ జిల్లా కేంద్ర గ్రంధాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్దమౌతున్న యువతీ, యువకుల మద్య కూర్చొని, సమస్యలు సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమౌతున్న యువతీ, యువకులతో మమేకమై పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాల్సిన విధానంపై అవగాహన కల్పించారు. ఎప్పుడు శ్రమపై దృష్టిపెట్టాలని, ఖచ్చితంగా ఫలితం వస్తుందని తెలిపారు. సిలబస్‌ను అనుసరించాలని ఆయన అన్నారు. ఒకరినొకరు సహకరించుకోవాలని తమకు తెలిసిన విషయాలను ఒకరినొకరు పంచుకోవాలని ఆయన అన్నారు. ఇంటిని, చదువును బ్యాలన్స్ చేరుకోవాలన్నారు. నిరాశ, నిస్పృహాలకు లోనికావద్దని, ఆశావాహదృక్పదంతో ముందుకు వెళ్లాలని అన్నారు. పరిస్థితులు లక్ష్య సాధనకు అడ్డంకులు కావని, అవకాశాలను విజయాలుగా మలుచుకోవాలని అన్నారు. చదువుతతోపాటు అరగంట ఆటలు, వ్యాయామానికి ఖచ్చితంగా కేటాయించాలన్నారు. మానసికంగాదృడంగా ఉండాలని, సమస్యలకు ఆందోళన చెందకుండా, పరిష్కారానికి యోచన చేయాలన్నారు. గ్రంథాలయ ఆవరణను కలెక్టర్ పరిశీలించారు. టాయిలెట్లు, త్రాగునీటి సమస్య ఉన్నట్లు తెలుపగా, పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రంథాలయాన్ని నిర్వహణ బాద్యతలు, యువతీ, యువకులు ఒక జట్టుగా ఏర్పడి చేపట్టాలని, గ్రంథాలయ తాళంచెవులు తీసుకొని తెరవడం, మూయడం బాధ్యత మీలో ఒకరికి వంతుల వారిగా అప్పగించాలని ఆయన అన్నారు. కావాల్సిన స్టడి మెటిరియల్ వివరాలు సమర్పిస్తే అందుబాటులో ఉంచడానికి చర్యలుచేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు కలెక్టర్ తనిఖీ సందర్భంగా లైబ్రేరియన్ నాగన్న, విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు స్వర్ణకవచాలంకరణ

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో స్వామి వారికి శుక్రవారం స్వర్ణ కవచాలతో అలంకరణ నిర్వహించారు. ముందుగా ఆలయ తలుపులు తెరిచి స్వామి వారికి సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం ఆరాధన సేవకాలం అభిషేకం, నిత్యబలిహరణ, తదితర నిత్య పూజాది కార్యక్రమాలు ధావిధిగా నిర్వహించారు. అనంతరం మండలంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై రామయ్య, సీతమ్మల నిత్యకళ్యాణం వైభవంగా నిర్వహించారు.